# మన శరీరం - ఆరోగ్యం - పరిశుభ్రత

1. శరీరానికి రూపాన్ని, ఆకారాన్ని ఇచ్చేది –
   ఎ) జీర్ణాశయం బి) మెదడు సి) గుండె డి) అస్థి పంజరం
2. రెండు ఎముకల్ని కలిపే భాగాన్ని ఏమంటారు –
   ఎ) మెడ బి) కీలు సి) కండరం డి) మోచేయి
3. శరీర భాగాలను కదిలించడానికి ఉపయోగించేవి
   ఎ) కీళ్ళు బి) కండరాలు సి) ఎముకలు డి) కీళ్ళు, కండరాలు
4. బాలుడు కుండను నేల నుంచి పైకి ఎత్తడానికి కదలికలో అతడికి ఉపయోగపడే కీలు – (టెట్ – జూలై 2011)
   ఎ) మడత బందు బి) బంతిగిన్నె సి) జారెడు డి) బొంగరపు
5. గుండె నుంచి మంచి రక్తాన్ని శరీర భాగాలకు తీసుకువెళ్లే రక్త నాళాలు
   ఎ) ధమనులు బి) సిరలు సి) పుపుస సిరలు డి) పుపుస ధమనులు
6. ఆహారంలోని మాంసకృత్తులను జీర్ణంచేసే గ్రంథులు –
   ఎ) అంత్రరసం బి) క్లోమరసం సి) పైత్యరసం డి) జఠరరసం
7. మన రక్తాన్ని శుభ్రపరిచేవి
   ఎ) గుండె బి) ఊపిరితిత్తులు సి) మూత్ర పిండాలు డి) జీర్ణాశయం
8. శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని పంపింగ్ చేసేది –
   ఎ) గుండె బి) జీర్ణాశయం సి) మూత్ర పిండాలు డి) ఊపిరితిత్తి
9. ఆహరం కొంత వరకే జీర్ణం అయ్యే భాగం –
   ఎ) ఆహార నాళిక బి) నోటి కుహరం సి) జీర్ణాశయం డి) చిన్నప్రేగు.
10. మూత్ర పిండాలు ఏ రంగులో ఉంటాయి –
    ఎ) ఎరుపు బి) ముదురు ఎరుపు సి) తెలుపు డి) గోధుమ వర్ణం
11. రక్తంలో వుండే మలినాలను వేరుచేసేవి –
    ఎ) మూత్ర పిండాలు బి) ఊపిరితిత్తులు సి) గుండే నాళాలు డి) పుపుస సిరలు
12. ప్రథమ చికిత్స చేసేటప్పుడు తీసుకోవాల్సిన మొదటి జాగ్రత్త
    ఎ) చికిత్స చేసేవాళ్ళు తమ చేతుల్ని సబ్బుతో కడుక్కోవాలి
    బి) కాచి చల్లార్చిన నీటితో గాయాన్ని శుభ్రం చేయాలి
    సి) గాయాన్ని డెట్టాల్ తో కడగాలి.

డి) గాయంను దూదితో తుడిచి అయోడిన్ రాయాలి.

**13. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది –**

ఎ) చర్మం బి) చెవి సి) చేయి డి) ముక్కు

**14. ''మన దేహానికి కిటకీల వంటివి'' అని వేటిని పిలుస్తారు**

ఎ) ఊపిరితిత్తులు బి) మూత్ర పిండాలు సి) జ్ఞానేంద్రియాలు డి) కండరాలు

**15. టెలివిజన్ చూసేటపుడు కంటికి, టి.వి.కి మధ్య కనీసం ఎన్ని మీటర్ల దూరం ఉండాలి –**

ఎ) 4 1/2 బి) 1 1/2 సి) 2 1/2 డి) 3 1/2

**16. చదువుకునేటప్పుడు పుస్తకానికి కంటికి కనీసం ఎన్ని మీటర్ల దూరం ఉండాలి –**

ఎ) 15 సెం.మీ బి) 30 సెం.మీ సి) 45 సెం.మీ డి) 25 సెం.మీ

**17. చెవులను జాగ్రత్తగా ఉంచుకోడానికి ఏం చేయాలి**

ఎ) నెలకోసారి చెవుల్లో నూనె వేసి, తర్వాత గులిమిని తీయాలి.

బి) చేవులను గోరువెచ్చని నీళ్ళతో క్రమంగా శుభ్రంచేయాలి

సి) పెద్దపెద్ద శబ్దాలు వచ్చినపుడు చెవుల్లో దూదిని పెట్టుకోవాలి డి) పైవన్నీ

**18. నాలుక అంచుభాగం ఏ రుచులను తెలుపడానికి ఉపయోగపడుతుంది –**

ఎ) ఉప్పు బి) చేదు సి) తీపి డి) పులుపు

**19. శరీర భాగాలనుండి గుండెకు చేరే చెడురక్తంలో ఉండేవి**

ఎ) ఆక్సిజన్,నీటి ఆవిరి బి) కార్బన్ డై ఆక్సైడ్, నీటి ఆవిరి

సి) కార్బన్ డై ఆక్సైడ్,నత్రజని డి) ఆక్సిజన్, నత్రజని

**20. శరీరం కాలినప్పుడు ముందుగా చేయాల్సినది?**

ఎ) కాలిన భాగంలో పరిశుభ్రమయిన బట్టను కప్పాలి

బి) కాలిన భాగంలో బొబ్బలు ఏర్పడకుండా నూనె రాయాలి

సి) వెంటనే వైద్యుడు దగ్గరకు తీసుకువెళ్లాలి

డి) కాలిన భాగాన్ని చల్లని నీటితో కడగాలి.

**21. శరీరానికి స్వల్ప విద్యుద్ఘాతం అయితే ఏమవుతుంది?**

ఎ) శరీరాన్ని దూరంగా నెటివేస్తుంది బి) శరీరాన్ని లాక్కుంటుంది

సి) శరీరం విద్యుద్ఘాతానికి అంటుకుపోతుంది డి) శరీరం స్పర్శకోల్పోతుంది

**22. ఈతరాని వారు నీటిలో మునిగినప్పుడు చనిపోతారు. ఎందుకంటే? (టెట్ జూన్2011)**

ఎ) నీటిని అధికంగా త్రాగడం వలన బి) గాలిలేక పోవడం వలన

సి) Co2 అధికంగా తీసుకోవడం వలన డి) నీటి పీడనం వల్ల

**23. గ్రామీనా ప్రాంతంలోని వారు ప్రాథమిక వైద్య సలహాలు పొందాలంటే ఏ నెంబర్‌కు ఫోన్ చేయాలి –**

ఎ) 108 బి) 104 సి) 100 డి) 111

24. **మానవ శరీరంలో ఉండే ఎముకల సంఖ్య –**

ఎ) 201 బి) 203 సి) 206 డి) 210

25. **మన కాళ్ళలో ఉండే ఎముకల సంఖ్య –**

ఎ) 52 బి) 60 సి)62 డి) 70

26. **ఎర్రరక్తకణాలు ఎక్కడ తయారవుతాయి –**

ఎ) ఎముక మజ్జలో బి) గుండెలో సి) కాలేయంలో డి) జీర్ణవ్యవస్థలో

27. **ఎముకలు గట్టిగా ఉండడానికి కారణమవుతున్న రసాయనాలు –**

ఎ) మెగ్నిషియం, సల్ఫర్ బి) నైట్రోజన్, పోటాషియం

సి) కాల్షియం,మెగ్నిషియం డి) కాల్షియం, భాస్వరం

28. **సుమారుగా మన శరీరంలోని కండరాల సంఖ్య?**

ఎ) 560 బి) 600 సి) 652 డి) 518

29. **కదలని కీళ్ళు ఎక్కడ ఉంటాయి –**

ఎ) మెడ బి) చెయ్యి సి) పుర్రె డి) పైవన్నీ

30. **భుజం ఎముకకు, దండ ఎముకకు మధ్య ఉండే కీలు –**

ఎ) మడత బందుకీలు బి) జారెడు కీలు

సి) బొంగరపుకీలు డి) బంతిగిన్నె కీలు

31. **ఫ్లోరొసిస్ వ్యాధి వల్ల కలిగే పరిణామం**

ఎ) రోగుల ఉదరం ఉబ్బుగా వుండి తొందరగా ఆయాసం వస్తుంది

బి) రోగుల శరీరంపై తెల్లమచ్చలు వస్తాయి

సి) రోగుల ఎముకలు పెళుసుబారి వంకర్లు తిరుగుతాయి.

డి) రోగుల గోంతు జీరగా మారి మాటలు కీచుగా వస్తాయి.

32. **రక్తం ఎర్రగా ఉండడానికి కారణం –**

ఎ) రక్త కణాలలో హిమోగ్లోబిన్ ఉండడం బి) రక్తంలో ప్లాస్మా ఉండడం

సి) ఎర్రరక్త కణాలు డి) పీల్చేగాలిలో

33. **గుండెలో ఉండే పై గదులను ఏమని పిలుస్తారు –**

ఎ) ధమనులు బి) కర్ణికలు సి) సిరలు డి) జఠరికలు

34. **గుండెనుండి ఊపిరితిత్తులకు వెళ్ళె నాళాలను ఈ పేరుతో పిలుస్తారు –**

ఎ) ధమనులు బి) సిరలు సి) పుపుస ధమనులు డి) పుపుస సిరలు

35. మెత్తని ముద్దగా మారిన ఆహారం దేనిద్వారా జీర్ణాశయానికి చేరుతుంది

ఎ) చిన్నప్రేగు బి) పెద్దప్రేగు సి) పాయువు డి) అన్న వాహిక

36. పసిపిల్లల్లో పాల దంతాలు సుమారుగా ఎన్ని వస్తాయి –

ఎ) 32 బి) 28 సి) 20 డి) 16

37. మన నోటి పైదవడలో విసరు దంతాలు ఎన్ని ఉంటాయి –

ఎ) 8 బి) 6 సి) 4 డి) 2

38. జీర్ణాశయంలో ద్రవరూపంలోకి మారిన ఆహారాన్ని ఏమంటారు –

ఎ) ఖైమ్ బి) ఇలియం సి) విల్లై డి) జీర్ణరసం

39. కాలేయం నుంచి స్రవించేరసం

ఎ) క్లోమ రసం బి) జఠరరసం సి) ఆంత్ర రసం డి) పైత్యరసం

40. చిన్న పేగుల చివరి భాగాన్ని ఏ విధంగా పిలుస్తారు –

ఎ) చూషకము బి) ఇలియం సి) విల్లై డి) పాయువు

41. జీర్ణమైన ఆహారం చిన్న పేగుల గోడల ద్వారా రక్తములో కలవటాన్ని ఏమంటారు –

ఎ) శోషణం బి) ఖైమ్ సి) ఇలియం డి) విల్లై

42. చిన్న పేగులో జీరణ్ణకాని ఆహర పదార్థాలు దేనిలోకి చేరతాయి

ఎ) జీర్ణాశయం బి) పాయువు సి) పెద్దప్రేగు డి) పురీష నాళం

43. జీర్ణక్రియ జరగని ప్రాంతం?

ఎ) పెద్దపేగు బి) చిన్నపేగు సి) జీర్ణాశయం డి) పైవేవీకావు

44. చివరగా ఆహారాన్ని పూర్తిగా జీర్ణం చేసేది –

ఎ) జఠరరసం బి) క్లోమరసం సి) పైత్యరసం డి) ఆంత్రరసం

45. దీని వల్ల ఎవరైతే బాధపడుతున్నారో, ఆ బాధితుని ప్రభావితమైన భాగాన్ని టార్టారిక్ ఆమ్లాన్నుపయోగించి ప్రథమ చికిత్స చేస్తారు. – (టెట్ –జూలై 2011)

ఎ) కీటకము కాటు బి) తేలుకాటు సి) పాముకాటు డి) కుక్కకాటు

46. విషసర్పం కరిస్తే

ఎ) గుండ్రని గాయం అవుతుంది బి) అనేక సన్నని గాయాలవుతాయి

సి) ఒకటి లేక రెండు గాట్లు మాత్రమే అవుతాయి

డి) అనేక గాట్లు కనపడతాయి

47. కుక్క కరిస్తే ఏ ఇంజక్షన్ వేయించాలి –

ఎ) ఏంటి వినమ్ ఇంజక్షన్ బి) యాంటి సెప్టిక్ ఇంజక్షన్

సి) యాంటి రాబిస్ ఇంజక్షన్ డి) పైవన్నీ

48. జీర్ణ వ్యవస్థలో జీర్ణంకాని ఆహారంలోని నీటిని పీల్చుకునే భాగం –
ఎ) జీర్ణాశయం బి) ఇలియం సి) చిన్నపేగు డి) పెద్దపేగు

**జవాబులు**

1) డి 2) బి 3) డి 4) సి 5) ఎ 6) డి 7) బి 8) ఎ 9) సి 10) బి 11) ఎ 12) ఎ 13) సి 14) సి 15) సి 16) బి 17) సి 18) డి 19) బి 20) డి 21) ఎ 22) ఎ 23) బి 24) సి 25) బి 26) ఎ 27) డి 28) బి 29) సి 30) డి 31) సి 32) ఎ 33) బి 34) సి 35) డి 36) సి 37) బి 38) ఎ 39) డి 40) బి 41) ఎ 42) సి 43) ఎ 44) డి 45) బి 46) సి 47) సి 48) డి

# 2. నాకుటుంబం

1. **దేశానికి సంబంధించి 'కుటుంబం' పాత్ర –**

    ఎ) పిల్లలను భావి జీవితానికి సంసిద్ధులను చేయుట

    బి) పిల్లలకు జయ ప్రదమైన భవితను కల్గించుట

    సి) జాతికి, సమాజానికి బాధ్యత గల పౌరులుగా పిల్లలను సంసిద్ధులను చేయుట

    డి) పిల్లల మేలయిన జీవితం కోసం ధనాన్ని, భూముల్ని ఏర్పరుచుట.

2. **'వలస' అంటే –**

    ఎ) పట్టణీకరణ

    బి) ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారడం

    సి) గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్ళడం

    డి) మురికి వాడల్లో నివసించడం

3. **ఏ రకమైన కుటుంబంలో కనీసం మూడుతరాల వారు కలిసి ఉంటారు –**

    ఎ) సమిష్టి కుటుంబం　　బి) వ్యష్టి కుటుంబం

    సి) పెద్ద కుటుంబం　　డి) కేంద్రక కుటుంబం

4. **'బ్రెయిలీ లిపి' ఎవరిని ఉద్దేశించి రూపొందించబడింది –**

    ఎ) మూగ వారికి　　బి) కంటి చూపులేని వారికి

    సి) చెవిటి వారికి　　డి) మానసిక ఎదుగుదల లేని వారికి

5. **'లూయి బ్రెయిలీ' ఏ దేశస్థుడు –**

    ఎ) అమెరికా　　బి) ఇంగ్లాండ్　　సి) ఫ్రాన్స్　　డి) స్పెయిన్

6. **బ్రెయిలీ లిపిలో ప్రతి అక్షరంలో గరిష్టంగా ఎన్ని గళ్ళు వుంటాయి –**

    ఎ) 4　　బి) 6　　సి) 5　　డి) 3

7. **బ్రెయిలీ లిపిని ఏ భాషలోని అక్షరాల ఆధారంగా రూపొందించారు –**

    ఎ) గ్రీక్　　బి) లాటిన్　　సి) ఇంగ్లీష్　　డి) స్పానిష్

8. **ఈ రకంగా మసలుకునే కుటుంబాలు సుఖ, సంతోషాలతో ఉంటాయి –**

    ఎ) కుటుంబ యజమాని బాధ్యతాయుతంగా వుండాలి

    బి) కుటుంబ సభ్యులందరూ తమ పనులను బాధ్యతా యుతంగా చేయాలి

    సి) కుటుంబ సభ్యులందరూ యజమానికి బాధ్యత వహించాలి

    డి) కుటుంబ సభ్యులందరూ తమ భాధ్యతగా డబ్బు సంపాదించాలి

**జవాబులు**

1) సి　2) బి 3) ఎ　4) బి　5) డి　6) బి　7) సి　8) బి

# 3. పని, ఆట

1. కింది వాటిలో 'ఔట్‌డోర్‌గేమ్'

ఎ) చదరంగం  బి) క్యారంబోర్డ్  సి) రింగ్‌బాల్  డి) చింత పిక్కల ఆట

2. కబడ్డి ఆటను ఎంతమంది ఆడతారు –

ఎ) 7 గురు  బి) 10 మంది  సి) 14 మంది  డి) 15 మంది

3. బీజింగ్‌లో జరిగిన 2008 ఒలింపిక్స్ క్రీడల్లో అభినవ్ బింద్రా ఏవిభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు – (టెట్ – జూలై 2011)

ఎ) టెన్నిస్  బి) బరువులు ఎత్తడం  సి) రైఫిల్ షూటింగ్  డి) చదరంగం

4. సాధారణంగా కబడ్డి ఆటకు ఎంత సమయంకేటాయిస్తారు –

ఎ) 45 ని॥లు  బి) విరామ సమయంతో కలిపి 45 ని॥ లు

సి)60 ని॥లు  డి) విరామ సమయంతో కలిపి 60 ని॥లు

5. 1936 ఒలంపిక్స్‌లో 'జెస్సీ ఓవెన్స్' ను ప్రోత్సాహించినవాడు

ఎ) లజ్‌లాంగ్  బి) హిట్లర్  సి) నెల్లన్ మండెలో  డి) ధ్యాన్ చంద్

6. 1936 ఒలంపిక్స్ ఏ దేశంలో జరిగాయి?

ఎ) దక్షిణాఫ్రికా  బి) అమెరికా  సి) ఫ్రాన్స్  డి) జర్మనీ

7. రొట్టెల పండుగ ఏజిల్లాలో జరుగుతుంది?

ఎ) నెల్లూరు  బి) గుంటూరు  సి) ప్రకాశం  డి) కడప

8. తిరుపతమ్మ జాతర ఏ జిల్లాలో జరుగుతుంది?

ఎ) చిత్తూరు  బి) కృష్ణా  సి) పశ్చిమ గోదావరి  డి) నిజామాబాద్

9. కింది వాటిలో తప్పుగా జతపర్చబడినది?

ఎ) సమ్మక్క సారక్క జాతర – కరీంనగర్  బి) లింగమంతుల జాతర –నల్గొండ

సి) గంగమ్మ జాతర – రాయలసీమ  డి) మరియమ్మ తిరుణాళ్ళు – విజయవాడ

10. సిడ్నీ ఒలంపిక్స్‌లో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించిన భారతీయ క్రీడాకారిణి

ఎ) పి.టి.ఉష  బి) సానియ మిర్జా  సి) కరణం మల్లేశ్వరి  డి) కోనేరు హంపి

11. మన రాష్ట్రానికి చెందిన కోనేరు హంపి ఏ క్రీడాకారిణి

ఎ) టెన్నిస్  బి) బ్యాడ్మింటన్  సి) అథ్లెటిక్స్  డి) చదరంగం

12. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఎక్కడ ఉంది?

ఎ) బషీర్‌బాగ్  బి) ఉప్పల్  సి) యూసఫ్‌గూడ  డి) గచ్చిబౌలి

13. అథ్లెటిక్స్‌కు అనువైన క్రీడాప్రాంగణం

ఎ) శ్రీ జీ.ఎం.సీ. బాలయోగి స్టేడియం     బి) కోట్ల విజయభాస్కర రెడ్డి స్టేడియం

సి) సరూర్ నగర్ స్టేడియం     డి) పైవన్నీ

**14. ''స్టార్ ఆఫ్ ఇండియా'' గా పేరు పొందిన క్రిడాకారిణి –**

ఎ) పి.టి.ఉష     బి) సానియా మీర్జా     సి) కరణం మల్లేశ్వరి     డి) సైనానెహ్వాల్

**15. మనిషి నిముషానికి సుమారు ఎన్ని సార్లు శ్వాసతీసుకుంటాడు?**

ఎ) 72     బి) 46     సి) 24     డి) 18

**16. కింది వాటిలో కబడ్డి ఆట నియమావళి కానిది**

ఎ) శరీరానికి నూనెలు పూసుకొని ఆడరాదు

బి) కూతకు వెళ్ళిన వ్యక్తి అవతలి కోర్ట్‌లోని డెడ్‌లైన్ తప్పనిసరిగా తాకిరావాలి

సి) కూతకు వెళ్ళినపుడు మధ్యలైన్ నుంచి మొదలై తిరిగి తనకోర్ట్‌లోకి వచ్చే వరకు కబడ్డి,కబడ్డి అని ఉచ్చరిస్తూ ఉండాలి

డి) పైవేవికావు.

**జవాబులు**

1) సి 2) సి 3) సి 4) బి 5) ఎ 6) డి 7) ఎ 8) బి 9) ఎ 10) సి 11) డి 12) బి 13) ఎ 14) బి 15) డి 16) సి

# 4. మొక్కలు,జంతువులు

1. 'ఇకేబానా' అంటే –

   ఎ) ఫలాల అమరిక బి) పుష్పాల అమరిక
   సి) ఆకులతో అలంకరణ డి) ఫలాలు, విత్తనాలతో అలంకరణ

2. అతిపెద్ద పక్షి –

   ఎ) ఆస్ట్రిచ్ బి) హమ్మింగ్ బర్డ్ సి) ఆర్కిటిక్ టెర్న్ డి) కివీపక్షి

3. మన జాతీయ క్రీడ –

   ఎ) క్రికెట్ బి) చదరంగం సి) హాకీ డి) కబడ్డీ

4. 'రణపాల' మొక్క ఎలా మొలుస్తుంది –

   ఎ) విత్తనాల ద్వారా బి) కాండం ద్వారా సి) ఆకుల ద్వారా డి) వేర్ల ద్వారా

5. ఇవి దాదాపు 8 కి.మి దూరం నుండే వాసన చూచి ఆహారాన్ని పసిగడతాయి

   ఎ) కుక్కలు బి) షార్క్ చేపలు సి) ఎనుగులు డి) గద్దలు

6. స్పష్టమైన కంటి చూపుకు ఏ పక్షి మంచి ఉదాహరణ

   ఎ) గద్ద బి) కాకి సి) నెమలి డి) రామచిలుక

7. శబ్ద తరంగాలను ఉపయోగించి వినడం ద్వారా ఆహారాన్ని సంపాదించేది

   ఎ) డేగ బి) గబ్బిలం సి) పాము డి) ముంగీస

8. రక్తపోటు, జీర్ణకోశ వ్యాధుల నివారణకు ఉపయోగపడే మొక్క

   ఎ) తులసి బి) పుదీన సి) వెల్లుల్లి డి) వేప

9. యూకలిప్టస్ మొక్కలోని ఏ భాగం జలుబు,నొప్పుల నివారణకు ఔషధంగా పనిచేస్తుంది

   ఎ) కాండం బి) పాయ గర్భము సి) గింజలు డి) ఆకులు

10. పువ్వులు, విత్తనాలు మొలవకముందే ఏ పంటను కోసి ఆహారంగా ఉపయోగిస్తాం

    ఎ) అరటి బి) మొక్కజొన్న సి) చిక్కుడు డి) క్యారెట్

11. రాత్రి వేళల్లో వికసించే పువ్వులు సాధారణంగా ఈ రంగులో ఉంటాయి. –

    ఎ) తెలుపు బి) ముదురు ఎరుపు సి) పసుపు డి) ఎరుపు

12. ఏ పువ్వులు పగలు మాత్రమే వికసిస్తాయి. –

    ఎ) పారిజాతం బి) మొగలి పువ్వు సి) గులాబి డి) మల్లెజాజి

13. ఎండకాలంలోనే పూసే పువ్వులు –

    ఎ) కనకాంబరాలు బి) మల్లెలు సి) చేమంతి డి) పైవన్నీ

**14. జపనీయుల పూలు అమర్చే విధానాన్ని ఏమని పిలుస్తారు –**

ఎ) తబకి షో బి) లూనాబాషి సి) అనకీనా డి) ఇకేబానా

**15. ప్రపంచంలోనే అతిపెద్ద పువ్వు –**

ఎ) తామర బి) రఫ్లీషియా సి) పెటూనియా డి) సుక్లీమైనా

**16. కింది వరుస క్రమంలో సరైనది –**

ఎ) మొగ్గ – పుష్పం – ఫలం – విత్తనం బి) పుష్పం – మొగ్గ – విత్తనం – మొక్క

సి) విత్తనం – పుష్పం – ఫలం – వేరు డి) మొక్క – పుష్పం – మొగ్గ – ఫలం

**17. కింది పువ్వు కుళ్ళిన మాంసం వంటి వాసన ఇస్తుంది –**

ఎ) పారిజాతాలు బి) మొగలిపువ్వులు సి) రఫ్లీషియా డి) పెటూనియా

**18. క్రింది వాటిలో శాకాహార జంతువు కానిది –**

ఎ) ఎలుగుబంటి బి) అడవిదున్న సి) దుప్పి డి) పైవన్నీ

**19. కోరంగి వన్య సంరక్షణ కేంద్రం ఎక్కడ ఉంది –**

ఎ) రాజమండ్రి బి) పులికాట్ సి) కోల్లేరు డి) కాకినాడ

**20. కింది వాటిలో సరికాని జత?**

ఎ) ఏటూరు నాగారం వన్య సంరక్షణ కేంద్రం – వరంగల్

బి) అలీసాగర్ జింకల పార్క్ – నిజామాబాద్

సి) నెహ్రూ జువాలాజికల్ పార్క్ – విశాఖ పట్టణం

డి) కోరంగి వన్య సంరక్షణ కేంద్రం – తూర్పుగోదావరి

**21. కింది వాటిలో బిడియపు జంతువు కానిది –**

ఎ) కాకి బి) పావురం సి) పిచ్చుక డి) ఉడుత

**22. ఏనుగుల గుంపుకు సారథ్యం వహిస్తూ ముందు నడిచేది –**

ఎ) మగ ఏనుగు బి) ఆడ ఏనుగు

సి) ముసలి మగ ఏనుగు డి) ముసలి ఆడ ఏనుగు

**23. ఏ జాతి కోతులు కుక్కపిల్లలను ఎత్తుకొని వచ్చి తమ గుంపులో పెంచుకుంటాయి**

ఎ) బబూన్ బి) బెడౌనీ సి) ఓరంగుటాన్ డి) చింపాంజీ

**24. ఏకాంతంగా గుంపుకు దూరంగా తిరుగే జంతువులు**

ఎ) మగ ఏనుగులు బి) ఆడ తోడేళ్ళు సి) అడవి బర్రెలు డి) అడవి దున్నలు

**25. క్రమశిక్షణ, పని విభజన, సంఘ జీవనం లాంటి మంచి గుణాలు నేర్చుకోవడానికి వేటిని ఆదర్శంగా తీసుకోవాలి**

ఎ) కోతులు బి) దోమలు సి) కాకులు డి) తేనేటీగలు

26. తేనె సేకరణ చేసే తేనేటీగలు –

ఎ) డ్రోన్స్ బి) కూలీ ఈగలు సి) రాణి ఈగలు డి) మగ ఈగలు

27. తేనె టీగల నుండి తీసిన విషం ఏ వ్యాధి చికిత్సలో ఉపయోగిస్తారు –

ఎ) నరాల బలహీనత వ్యాధిలో బి) చర్మ వ్యాధిలో

సి) కీళ్ళ వాపు వ్యాధిలో డి) కండర కదలిక వ్యాధిలో

28. ఒక కిలో తేనె తయారుకావడానికి ఎన్ని మిలియన్ల పూల మకరందం అవసరం –

ఎ) 1 బి) 2 సి) 3 డి) 2.5

29. సన్నని కాండంతో ఉన్న చిన్న మొక్కలను ఏమంటారు –

ఎ) గుల్మాలు బి) పొదలు సి) వృక్షాలు డి) పైవేవికావు

30. ఇసుక నేలల్లో పెరిగే మొక్క –

ఎ) కలువ బి) తామర సి) చింత డి) కలబంద

31. వేసవికాలంలో ఎక్కువగా లభించే ఫలాలు

ఎ) మామిడి బి) సీతాఫలం సి) ఆపిల్ డి) అరటి

32. ఎగిరే వాటిలో పెద్దవి –

ఎ) గ్రద్దలు బి) గబ్బిలాలు సి) రాబందులు డి) పైవేవికావు

33. కింది వాటిలో 'సర్వభక్షకి' –

ఎ) తొండ బి) పులి సి) కోడి డి) మేక

34. వేటికి రెక్కలుండవు –

ఎ) నల్లులు బి) ఈగలు సి) బొద్దింకలు డి) దోమలు

35. కింది వాటిలో ఆరుకాళ్ళు వుండే కీటకాలు –

ఎ) సీతాకోక చిలుక బి) ఈగ సి) బొద్దింక డి) పైవన్నీ

36. ప్రపంచంలోనే అతిచిన్న పక్షి –

ఎ) హమ్మింగ్ బర్డ్ బి) ఆస్ట్రిచ్ సి) గోల్డెన్ ఈగిల్ డి) పిజియన్

37. 'పక్షుల పితామహుడు' గా పేరుపొందిన శాస్త్రవేత్త –

ఎ) డా।। అబ్బుల్ కలాం ఆజాద్ బి) డా।। సలీమ్ అలీ

సి) డా।। స్వామి నాథన్ డి) డా।। మహేంధర్

38. వేగంగా నీటిలోకి దూసుకెళ్ళి చేపలను పట్టుకునే పిట్ట –

ఎ) తేనేపిట్ట బి) వడ్రంగి పిట్ట సి) లకుముకి పిట్ట డి) సముద్ర పిచ్చుక

39. 'బీజవ్యాప్తి' కి దోహదం చేసేవి –

ఎ) కీటకాలు బి) మొక్కలు సి) జంతువులు డి) పక్షులు

40. 'బ్రహ్మజెముడు' మొక్కలు ఏ నేలల్లో బాగా పెరుగుతాయి –

ఎ) ఎర్ర బి) ఇసుక సి) ఒండ్రు డి) నల్లరేగడి

**జవాబులు**

1) బి 2) ఎ 3) సి 4) సి 5) బి 6) ఎ 7) బి 8) సి 9) డి 10) డి 11) ఎ 12) సి 13) బి 14) డి 15) బి 16) ఎ 17) సి 18) ఎ 19) డి 20) సి 21) బి 22) డి 23) ఎ 24) ఎ25) డి26)బి 27) సి28)బి 29)ఎ 30) డి 31) బి 32) సి 33) సి 34) ఎ 35) డి 36) ఎ 37) బి 38) సి 39) డి 40) బి

# 5. మన ఆహారం

1. సముద్ర తీర ప్రాంత రైతులు వేటిని పెంచాలి? (టెట్ –జూలై 2011)

   ఎ) సరుగుడు, జీడిమామిడి, ఆర్కిడ్స్ బి) సరుగుడు, పసుపు, చెరకు
   సి) జీడిమామిడి, చెరకు, కొబ్బరి డి) అరటి, ఆర్కిడ్స్, తాటిచెట్లు

2. ప్రభుత్వ పాఠశాలల్లో, మధ్యాహ్న బోజన పథకం ప్రవేశ పెట్టిన తేది

   ఎ) అక్టోబర్2,2002 బి) నవంబర్ 14, 2002
   సి) సెప్టెంబర్ 5, 2003 డి) జనవరి2,2003

3. కింది వాటిలో మన శరీరానికి అత్యధిక వ్యాధి నిరోధక శక్తి నిచ్చేవి

   ఎ) పిండి పదార్థాలు బి) క్రొవ్వులు
   సి) ఖనిజ లవణాలు డి) మాంసకృత్తులు

4. ఏవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి?

   ఎ) చక్కెరలు బి) ప్రోటీన్లు సి) పిండి పదార్థాలు డి) క్రొవ్వులు

5. గోధుమ పిండి ద్రావణంలో అయోడిన్ చుక్కలను కలిపితే అది నీలిరంగులోకి మారును. దీనిని బట్టి గోధుమ పిండిలో ఏవి వున్నట్లుగా నిర్ధారించుకోవచ్చును –

   ఎ) మాంసకృత్తులు బి) పిండి పదార్థాలు సి) మినరల్స్ డి) విటమిన్‌లు

6. వేటిని 'శరీర నిర్మాణకాలు' అంటారు –

   ఎ) విటమిన్‌లు బి) మినరల్స్ సి) ప్రోటీన్స్ డి) ఫ్యాట్స్

7. అత్యధిక ప్రోటీన్‌ల నిచ్చేవి –

   ఎ) కందులు బి) పెసర సి) మినుములు డి) సోయా చిక్కుడు

8. వేటిని 'రక్షక పదార్థాలు' అంటారు –

   ఎ) విటమిన్లు బి) ప్రోటీన్లు సి) ఖనిజ లవణాలు డి) క్రొవ్వులు

9. రక్తపుష్టికి, ఎముకల పుష్టికి బాగా అవసరమయినవి –

   ఎ) పిండి పదార్థాలు బి) ఖనిజ లవణాలు సి) మాంసకృత్తులు డి) విటమిన్‌లు

10. వేటిలో ఇనుము ఎక్కువగా ఉంటుంది –

    ఎ) బెల్లం బి) పాలు సి) గుడ్లు డి) జంతువుల కాలేయం

11. అధికంగా కష్టపడి పనిచేసే శ్రామికులు వేటిని ఎక్కువగా తీసుకోవాలి ?

    ఎ) మాంసకృత్తులు,కొవ్వులు బి) విటమిన్స్, ప్రోటీన్స్
    సి) పిండి పదార్థాలు, కొవ్వులు డి) ఖనిజ లవణాలు, పిండి పదార్థాలు

12. మానవ శరీరానికి ప్రతిరోజు కనీసం ఎన్ని లీటర్ల నీరు అవసరం?

ఎ) 6 బి) 5 సి) 2 డి) 3

13. అధిక సారవంతమైన నేలలు –

ఎ) ఒండ్రు నేలలు బి) ఎర్ర నేలలు సి) చవిటి నేలలు డి) నల్లరేగడి నేలలు

14. క్రిమికీటకాల నివారణకు ధాన్యపు సంచులపై చల్లే మందు –

ఎ) సిట్రిక్ ఆమ్లం బి) మలాథియాన్

సి) అమ్మోనియం సల్ఫేట్ డి) డై అమ్మోనియం ఫాస్ఫేట్

15. ధాన్యాన్ని నాశనం చేయకుండా ఎలుకల్ని అరికట్టేందుకు వాడే మందు –

ఎ) పోటాషియం మెటా బై సల్ఫేట్ బి) డై అమ్మోనియం ఫాస్ఫేట్

సి) జింక్ ఫాస్పైడ్ డి) మెగ్నిషియం సల్ఫేట్

16. పండ్ల రసాలను పాడుకాకుండా నిల్వ ఉంచే శక్తిగల రసాయనం –

ఎ) సిట్రిక్ ఆమ్లం బి) నత్రజని

సి) మెగ్నిషియం మెటా బై సల్ఫైడ్ డి) పోటాషియం మెటా బై సల్ఫేట్

17. కూరగాయలను ఎందుకోసం 'నిర్జలీకరణం' చేస్తారు –

ఎ) రుచి బి) తాజా సి) నిల్వ డి) విటమిన్స్

18. వీటిలో బలమైన ఎడ్లు –

ఎ) హోల్‌స్టీన్ఎడ్లు బి)నల్లని ఎడ్లు సి) హర్యానా ఎడ్లు డి) ఒంగోలు ఎడ్లు

19. ప్రపంచంలోనే ఎక్కువగా పాలిచ్చే ఆవుల జాతి –

ఎ) హోల్‌స్టీన్ బి) జెర్సీ సి) ఒంగోలు డి) ముర్రా

20. హోల్‌స్టీన్ జాతి ఆవుల జన్మస్థలం –

ఎ) అమెరికా బి) భారతదేశం సి) నెదర్లాండ్ డి) ఇంగ్లాండ్

21. అన్నిటికంటే ఎక్కువగా పాలిచ్చే గేదేలు –

ఎ) జెర్సీ జాతి గేదేలు బి) హర్యానా జాతి గేదేలు

సి) ముర్రా జాతి గేదేలు డి) ఒంగోలు జాతి గేదేలు

22. మాంసంకోసం పెంచే కోళ్ళను ఏమంటారు –

ఎ) లేయర్స్ బి) బాయిలర్స్ సి) వైట్ లెగ్ హర్న్ డి) వైట్ చికెన్

23. చేపమాంసంలో వుండే విటమిన్స్ –

ఎ) ఎ – విటమిన్ బి) బి – విటమిన్ సి) డి – విటమిన్ డి) ఎ,బి విటమిన్లు

24. కింది వాటిలో సేంద్రియ ఎరువు –

ఎ) కంపోస్ట్ ఎరువు బి) యూరియా సి) అమ్మోనియం సల్ఫేట్ డి) డి,ఎ,పి ఎరువు

25. ఓ పరీక్షనాళికలో పాలకు కాపర్ సల్ఫేట్, సోడియం హైడ్రాక్సైడ్‌ల మిశ్రమ ద్రావణాన్ని చేరిస్తే పాలు ఉదారంగుకు మారాయి. ఈ పరీక్ష పాలలో ఏవి ఉన్నాయని సూచిస్తోంది? (టెట్ - జూలై 2011)
ఎ) క్రొవ్వులు బి) మాంసకృత్తులు సి) ఖనిజ లవణాలు డి) విటమిన్‌లు

## జవాబులు

1) సి 2) డి 3) సి 4) ఎ 5) బి 6) సి 7) డి 8) ఎ 9) బి 10) ఎ 11) సి 12) డి 13) ఎ 14) బి 15) సి 16) డి 17) సి 18) డి 19) ఎ 20) సి 21) సి 22) బి 23) డి 24) ఎ 25) బి

# 6. మన నివాసం

1. ఇగ్లూలను ఎక్కడ చూడొచ్చు?

ఎ) ధృవ ప్రాంతం బి) కాశ్మీర్ లోయ సి) జపాన్ డి) ఐస్‌లాండ్

2. బుర్జ్‌దుబాయ్ భవనం ఎత్తు (మీ.లలో) –

ఎ) 618 బి) 718 సి) 818 డి) 918

3. ఆహారాన్ని నిల్వ ఉంచే అంకురచ్ఛేదము వేటి కలయిక వల్ల ఏర్పడుతుంది?

ఎ) ద్వితీయ కేంద్రకం,పురుష కేంద్రకం

బి) అండకేంద్రకం,పురుషకేంద్రకం

సి) నాళ కేంద్రకము, అండకేంద్రకము

డి) ద్వితియ కేంద్రకము,అండకేంద్రకము

4. 102 అంతస్థులతో ఉన్న ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ ఏనగరంలో ఉంది –

ఎ) పారిస్ బి) వాషింగ్టన్ సి) లండన్ డి) న్యూయార్క్

5. కింది వారిలో విద్యుత్ బల్బును కనిపెట్టిన వాడు –

ఎ) ఏ.గి సీలే బి) థామస్ ఆల్వా ఎడిసన్

సి) గుటెన్ బర్గ్ డి) అలెగ్జాండర్ గ్రాహమ్‌బెల్

6. అయస్కాంత దిక్సూచిని కనుగొన్నవారు –

ఎ) భారతీయులు బి) అరబ్బు యాత్రికులు

సి) చైనా వారు డి) గ్రీకులు

7. కింది పదార్థాలలో ఏది భూమిలో శాశ్వతంగా కలువకుండా అలాగే ఉండేది –

ఎ) పాలిథిన్ సంచి బి) ఫోమ్ సి) డిస్పోజల్ డయాపర్ డి) ఉలెన్ సాక్స్

8. క్రింది వాటిలో అతి తక్కువ కాలంలో భూమిలో కలిసేది –

ఎ) అరటితొక్క బి) కాగితపు సంచి సి) నూలు దుస్తులు డి) చెక్క

9. పాలిథిన్ సంచి భూమిలో కలువాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుంది –

ఎ) 100 సంవత్సరాలు బి) 1000 సంవత్సరాలు

సి) మిలియన్ డి) ట్రిలియన్

10. బెడోనియన్ జాతుల ప్రజలు వేటిలో నివసిస్తారు –

ఎ) గుడారం ఇల్లు బి) మంచె ఇల్లు సి) కర్ర ఇండ్లు డి) బోటు ఇల్లు

11. దాల్ సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది –

ఎ) రాజస్థాన్ బి) మహారాష్ట్ర సి) కేరళ డి) జమ్మూకాశ్మీర్

**12. ఎస్కిమోలు తమ నివాసానికి ఎలాంటి ఇళ్లు నిర్మించుకుంటారు**

ఎ) కర్ర ఇండ్లు బి) బోటు ఇల్లు సి) దృవ ప్రాంత ఇల్లు డి) చెక్క ఇల్లు

**13. వేటిలో ఐకమత్యం ఎక్కువ –**

ఎ) చీమలు బి) ఈగలు సి) గొర్రెలు డి) కంగారూలు

**14. ప్రజలు కింది ఏ సరస్సులో బోటు ఇళ్లు నిర్మించుకొని నివశిస్తున్నారు –**

ఎ) సాంచార్ సరస్సు బి) దాల్ సరస్సు

సి) పెరిమాల్ సరస్సు డి) పులికాట్ సరస్సు

**జవాబులు**

1) ఎ 2) సి 3) డి 4) డి 5) బి 6) సి 7) బి 8) ఎ 9) సి 10) ఎ 11) డి 12) డి 13) ఎ 14) బి

# 7. గాలి

1. **చిన్న పిల్లలకు డి.పి.టి. టీకా, పుట్టిన ఎన్ని రోజుల తర్వాత వేయించాలి?**
   ఎ) నెలలోపు　　బి) 9 –12 నెలల లోపు
   సి) 6 వారాల నుంచి 9 నెలల లోపు　　డి) 12 వారాల నుండి 12 నెలల లోపు
2. **కింది వాటిలో బ్యాక్టీరియా ద్వారా వచ్చే వ్యాధి**
   ఎ) మీసిల్స్　　బి) రుచెల్లా　　సి) డిఫ్తీరియా　　డి) కంజెక్టివైటిస్
3. **5 సంవత్సరాలలోపు పిల్లలకు వచ్చే గొంతుకు సంబంధించిన తీవ్రమైన వ్యాధి –**
   ఎ) ఇన్ ఫ్లూమోంజా　　బి) డిఫ్తీరియా　　సి) కంజెక్టివైటిస్　　డి) మీసిల్స్
4. **బిడ్డ పుట్టిన నెలలోపు వేయించాల్సిన టీకా –**
   ఎ) హైపటైటిస్ – బి　　బి) డి.పి.టి　　సి) పోలియో　　డి) బి.సి.జి
5. **టీకాలు వేసే పద్ధతిని కనుగొన్న శాస్త్రవేత్త**
   ఎ) ఎడ్వర్డ్ జెన్నర్　　బి) జేమ్స్ వాట్సన్　　సి) అలెంగ్జాండర్ ప్లెమింగ్　　డి) లీవెన్ హుక్
6. **ఏ వ్యాధి వైరస్ ద్వారా వ్యాపించదు**
   ఎ) రుచెల్లా　　బి) క్షయ　　సి) కళ్ళ కలక　　డి) తట్టు లేదా పొంగు
7. **తాజ్‌మహాల్, కుతుబ్‌మినార్ వంటి పురాతన కట్టడాలు తమ సహజత్వాన్ని కోల్పోతుండడానికి కారణం –**
   ఎ) నేల కాలుష్యం　　బి) గాలి కాలుష్యం　　సి) నీటి కాలుష్యం　　డి) పైవన్నీ
8. **గాలిలో ఎంతశాతం ఆక్సిజన్ ఉంటుంది –**
   ఎ) 78　　బి) 77　　సి) 22　　డి) 21
9. **గాలిలో ఎక్కువగా ఉండేది**
   ఎ) ప్రాణ వాయువు　　బి) బొగ్గు పులుసు వాయువు
   సి) నత్రజని　　డి) నీటి ఆవిరి
10. **రిఫ్రిజి రేటర్‌ల నుంచి విడుదలయ్యే వాయువుల వల్ల ఓజోన్ పొర దెబ్బతింటుంది. అవి?**
    ఎ) జడ వాయువులు　　బి) క్లోరో ఫ్లోరో కార్బన్‌లు
    సి) కార్బన్ డై ఆక్సైడ్,సల్ఫర్　　డి) పైవన్నీ
11. **ఓజోన్ పొర దెబ్బతింటే జరిగే పరిణామం**
    ఎ) భూ ఉపరితల ఉష్ణోగ్రత పెరుగుతుంది
    బి) భూ ఉపరితల ఉష్ణోగ్రత తగ్గుతుంది
    సి) భూ భాగంపై గల వాతావరణంలో కాలుష్యం పెరుగుతుంది

డి) భూ వాతావరణంలో చల్లదనం పెరిగి సూక్ష్మ జీవుల నాశనం తగ్గుతుంది.

**12. రక్తంలోని హిమోగ్లోబిన్‌ను విష పదార్థంగా మార్చే గాలి కాలుష్యంలో ఉండే రసాయన వాయువు –**

ఎ) మిథేన్ బి) కార్బన్ డై ఆక్సైడ్ సి) సల్ఫర్ డై ఆక్సైడ్ డి) కార్బన్ మోనాక్సైడ్

**13. ఢిల్లీలో తిరిగే బస్సులలో వాడుతున్న సహజవాయువు –**

ఎ) ఎల్.పి.జి బి) సి.యన్.జి సి) ఎల్.ఎన్.జి డి) సి.పి.జి

**14. ఏ విధంగా చేస్తే గాలి కాలుష్యం కాకుండా నివారించవచ్చు –**

ఎ) సేంద్రీయ ఎరువులకు బదులు రసాయన ఎరువులు వాడాలి.

బి) తక్కువ దూరం ప్రయాణం చేయాలంటే మోటారు బైక్‌కు బదులు స్కూటర్‌ను ఉపయోగించాలి

సి) థర్మల్ విద్యుచ్ఛక్తికి బదులు సౌరశక్తిని వినియోగించాలి

డి) పైవన్నీ

**15. కలుషిత గాలిని వేగంగా బయటకు పంపే ఫ్యాన్‌లు –**

ఎ) సీలింగ్ ఫ్యాన్‌లు బి) ఎగ్జాస్ట్ ఫ్యాన్‌లు సి) టేబుల్ ఫ్యాన్‌లు డి) క్రిస్టల్ ఫ్యాన్‌లు

**16. ప్రపంచలో 3వ వంతు ఆక్సిజన్ లభించడానికి ఏ నదీ పరివాహక ప్రాంతంలోని వర్షాధార అడవులే కారణమని చాలా మంది అభిప్రాయం**

ఎ) నైలు బి) హోయాంగ్ హో సి) అమెజాన్ డి) బ్రహ్మపుత్ర

**జవాబులు**

1) సి 2) సి 3) బి 4) డి 5) ఎ 6) బి 7) బి 8) డి 9) సి 10) బి 11) ఎ 12) డి 13) బి 14) సి 15) బి 16) సి

# 8. నీరు

1. **చెలమలు, ఊటలు అనేవి? (టెట్ – జూలై 2011)**
   ఎ) నేలపై పొరకు దిగువన ఉండే నీటి వనరులు
   బి) వర్షాకాలంలోని నీటి ప్రవాహాలు
   సి) భూమి లోతు పొరల్లోని నీటి వనరులు
   డి) ఎడారి ఒయాసిస్‌లోని నీటి వనరులు
2. **‘‘శ్రీ’’ వరిసాగు పద్ధతి ప్రత్యేకత?**
   ఎ) ఎక్కువ ఉత్పాదకత  బి) అధిక దిగుబడి
   సి) తక్కువ నీటి ఉపయోగం  డి) తక్కువ కాలంలో పంట చేతికందటం
3. **అతిపెద్ద జంతువు? (టెట్ – జూలై 2011)**
   ఎ) ఏనుగు  బి) నీలి తిమింగలం  సి) ఒంటె  డి) జిరాఫీ
4. **భూమి మీద ఉన్న నీరు ఎక్కువగా వేటిలో ఉంది?**
   ఎ) సముద్రాలు  బి) నదులు  సి) చెరువులు  డి) బావులు
5. **ఏ నీటికి రంగు, రుచి, వాసన ఉండదు?**
   ఎ) కఠినజలం  బి) ఉప్పునీరు  సి) బావి నీరు  డి) మంచి నీరు
6. **మున్సిపాలిటీ నల్లా నుంచి వచ్చే నీటిలో ఏది కలిసి ఉంటుంది?**
   ఎ) ఫ్లోరిన్  బి) క్లోరిన్  సి) నత్రజని  డి) ఆక్సిజన్, మిథేన్
7. **కిందివాటిలో మెట్ట పంట?**
   ఎ) వరి  బి) చెఱకు  సి) పెసర  డి) పత్తి
8. **భూమిపైనున్న మొత్తం నీటిలో మనం ఉపయోగించటానికి వీలుగా ఎంత శాతం నీరు ఉంది?**
   ఎ) 5  బి) 3  సి) 2  డి) 1
9. **ఏది భూగర్భజలం కాదు?**
   ఎ) చెరువుల నుంచి లభించే నీరు  బి) బావుల నుంచి లభించే నీరు
   సి) బోరు పంపుల నుంచి వచ్చే నీరు?  డి) చెలమల నుంచి లభించే నీరు
10. **నీటిని ‘‘సార్వత్రిక ద్రావణి’’ అని ఎందుకంటారు?**
   ఎ) నీటిని అందరూ త్రాగుతారు కాబట్టి  బి) నీరు అంతటా దొరుకుతుంది కాబట్టి
   సి) నీటిలో ఎక్కువ పదార్థాలు కరుగుతాయి కాబట్టి
   డి) నీటి ద్వారా చాలా వస్తువులు శుభ్రపరుస్తారు కాబట్టి

11. రోజుకు కనీసం ఎన్ని గ్లాసుల నీరు త్రాగితే మన ఆరోగ్యానికి మంచిది?

ఎ) 5 బి) 10 సి) 20 డి) 30

12. నాడీ వ్యవస్థ పైన తీవ్రమైన ప్రభావం చూపే కలుషిత నీటిలో ఉండే రసాయనాలు?

ఎ) పాదరసం, సీసం బి) పాదరసం, ఆర్సెనిక్ సి) ఆర్సెనిక్, సీసం డి) పైవన్నీ

13. ఏ వ్యాధి వచ్చిన వారి ఎముకలు ధృడత్వం కోల్పోయి వంకరపోతాయి?

ఎ) ఫ్లోరోసిస్ బి) డిఫ్తిరియా సి) ట్యూబర్ కోలసిస్ డి) డయేరియా

14. వర్షాకాలంలో కలుషిత నీరు త్రాగడం ద్వారా వచ్చే వ్యాధి?

ఎ) గొంతువాపు వ్యాధి బి) ధనుర్వాతం సి) అతిసార వ్యాధి డి) పచ్చకామెర్లు

15. నీటిలోని బాక్టీరియాను చంపడానికి బావులలో ఏ రసాయనం కలుపుతారు?

ఎ) సోడియం హైడ్రాక్సైడ్ బి) పొటాషియం పర్మాంగనేట్

సి) మెగ్నీషియం ఆక్సైడ్ డి) సల్ఫర్ డై ఆక్సైడ్

16. మడ్డి నీటిని కదలకుండా కొన్ని గంటలు అలాగే ఉంచితే మట్టి కణాలు అడుగుకు చేరుకుంటాయి. దీనిని ఏమంటారు?

ఎ) సెడిమెంటేషన్ బి) ఫిల్టరేషన్ సి) క్లోరినేషన్ డి) పంపింగ్

17. తేర్చడాన్ని వేగవంతం చేయాలంటే మడ్డిగానున్న నీటికి ఏది కలపాలి?

ఎ) పటిక బి) క్లోరిన్ సి) బ్లీచింగ్ పౌడర్ డి) పైవన్నీ

18. దోమల గుడ్లను తినే చేపలు?

ఎ) స్టార్ ఫిష్ బి) మాండరిన్ ఫిష్ సి) గాంబూసియా ఫిష్ డి) ర్యాట్

19. రక్షిత మంచినీటి పథకం వ్యవస్థలో రిజర్వాయర్ నుంచి ఫిల్టర్ బెడ్స్‌కు వచ్చిన నీటిని మొదట ఏ ప్రక్రియలో శుభ్రపరుస్తారు?

ఎ) తేర్చడం బి) వడపోయడం

సి) క్లోరినేషన్ డి) పంపుచేయడం

20. రక్షిత మంచినీటి పథకం వ్యవస్థలో భాగంగా చేసే వడపోసే ప్రక్రియలో నీటిలోని దుర్వాసన కాలుష్య కారకాలను గ్రహించి శుభ్రపరిచేది?

ఎ) క్లోరిన్ బి) బొగ్గు సి) బ్లీచింగ్ పౌడర్ డి) పటిక

21. నీటిలో ఉన్న సూక్ష్మజీవులను చంపేది?

ఎ) పటిక బి) క్లోరిన్ వాయువు సి) బ్లీచింగ్ పౌడర్ డి) బి, సి

22. నీటిలో ఉన్న బాక్టీరియా, వైరస్‌లను చంపే కిరణాలు?

ఎ) అల్ట్రావైలెట్ కిరణాలు బి) ఇన్‌ఫ్రారెడ్ కిరణాలు

సి) × –కిరణాలు డి) రేడియేషన్ కిరణాలు

**23. యమునా నది ఒడ్డున ఉన్న నగరం?**

ఎ) లక్నో బి) కాన్పూర్ సి) ఢిల్లీ డి) పైవన్నీ

**24. ఈగల ద్వారా వచ్చే వ్యాధి?**

ఎ) మలేరియా బి) టైఫాయిడ్ సి) డెంగ్యూ డి) చికెన్ గున్యా

**25. కిందివాటిలో దోమ జన్మ క్రమం?**

ఎ) డింభకాలు - గుడ్లు - ప్యూపాలు - దోమలు

బి) గుడ్లు - ప్యూపాలు - డింభకాలు - దోమలు

సి) ప్యూపాలు - గుడ్లు - డింభకాలు - దోమలు

డి) గుడ్లు - డింభకాలు - ప్యూపాలు - దోమలు

**జవాబులు**

1) సి 2) సి 3) బి 4) ఎ 5) డి 6) బి 7) సి 8) డి 9) ఎ 10) సి 11) బి 12) డి 13) ఎ 14) సి 15) బి 16) ఎ 17) ఎ 18) సి 19) ఎ 20) బి 21) డి 22) ఎ 23) సి 24) బి 25) డి

# 9. భూమి, ఆకాశం

1. లండన్ సమీపంలోని గ్రీనిచ్ గుండా పోయే రేఖాంశం? (టెట్ - జూలై - 2011)

ఎ) 0° రేఖాంశం    బి) 45° రేఖాంశం    సి) 90° రేఖాంశం    డి) 180° రేఖాంశం

2. 82 $^1/_2$° తూర్పు రేఖాంశం భారతదేశ ప్రామాణిక కాలాన్ని నిర్ణయిస్తుంది. ఈ రేఖాంశం దేనికి అతి సమీపంగా పోతుంది? (టెట్ - జూలై - 2011)

ఎ) ఢిల్లీ    బి) ముంబయి    సి) వారణాసి    డి) కాకినాడ

3. వీటిలో కాలనిర్ణయ రేఖలు?

ఎ) అక్షాంశాలు    బి) రేఖాంశాలు

సి) కర్కటరేఖ, భూమధ్యరేఖ    డి) కర్కటరేఖ, మకరరేఖ

4. భూ భ్రమణ దిశ?

ఎ) తూర్పు నుంచి పడమర    బి) పడమర నుంచి తూర్పు

సి) ఉత్తర ం నుంచి దక్షిణం    డి) దక్షిణం నుంచి ఉత్తరం

5. భూమి తన చుట్టూ తాను ఒకసారి తిరగడానికి పట్టే కాలం?

ఎ) 24 సం॥లు    బి) 23 గం॥ 58 ని॥లు

సి) 23 గం॥ 56 ని॥లు    డి) 23 గం॥ల 56 ని॥ల 4 సెకండ్లు

6. భూభ్రమణం వల్ల ఏర్పడేవి?

ఎ) పగలు, రాత్రి    బి) ఋతువులు    సి) పోటు, పాటులు    డి) గ్రహణాలు

7. భూఅక్షం, భూకక్ష్యకు ఎన్ని డిగ్రీలు వంగి ఉంటుంది?

ఎ) 0°    బి) 23 $^1/_2$°    సి) 66 $^1/_2$°    డి) 90°

8. భూమి సూర్యుని చుట్టూ తిరగడాన్ని ఏమని పిలుస్తారు?

ఎ) భూచలనం    బి) భూభ్రమణం    సి) భూపరిభ్రమణం    డి) భూకక్ష్యా మార్గం

9. భూపరిభ్రమణానికి పట్టే సమయం?

ఎ) ఒక సంవత్సరం    బి) 365 రోజులు

సి) 365 రోజుల 6 గం. 50 ని॥లు    డి) 365 రోజుల 6 గం.ల 54 సెకండ్లు

10. భూమి సూర్యుని చుట్టూ తిరిగే మార్గాన్ని ఏమంటారు?

ఎ) కక్ష్య    బి) అక్షం    సి) మార్గం    డి) ధ్రువం

11. 'కాలాలు' ఎందుకు ఏర్పడుతున్నాయి?

ఎ) భూమి తన అక్షం చుట్టూ తాను తిరగడం వల్ల

బి) భూమి అక్షం 23 1/2° వాలి ఉండటం వల్ల

సి) భూమి అక్షం 66 1/2° ల వైపు వంగి ఉండడం వల్ల

డి) భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరగడం వల్ల

**12. కిందివాటిలో సరైంది?**

ఎ) సూర్యునికి, భూమికి మధ్య చంద్రుడు అడ్డు వచ్చినప్పుడు చంద్రగ్రహణం ఏర్పడుతుంది

బి) సూర్యునికి, చంద్రునికి మధ్య భూమి అడ్డు వచ్చినప్పుడు సూర్యగ్రహణం ఏర్పడుతుంది

సి) చంద్రగ్రహణం అన్ని పౌర్ణమి దినాల్లో వస్తుంది

డి) సూర్యగ్రహణం అన్ని అమావాస్య రోజుల్లో ఏర్పడదు

**13. ఎంతకాలం తర్వాత సూర్య, చంద్ర గ్రహణాలు అంతకు పూర్వం ఏర్పడ్డ క్రమపద్ధతిలో తిరిగి ఏర్పడతాయి?**

ఎ) 365 రోజులు బి) 18 సం॥లు

సి) 24 సం॥లు డి) 18 సం॥ల 10 దినాలు

**14. భూమధ్య రేఖకు రెండు వైపులా 23 $^1/_2$° అక్షాంశాల మధ్య భాగాన్ని ఏమని పిలుస్తారు?**

ఎ) ఉష్ణమండలం బి) సమశీతోష్ణ మండలం సి) ఎడారి ప్రాంతం డి) అతిశీతల ప్రాంతం

**15. 'టండ్రా' అంటే?**

ఎ) ఉష్ణమండలం బి) సమశీతోష్ణ మండలం సి) ఎడారి ప్రాంతం డి) అతిశీతల ప్రాంతం

**16. రేఖాంశాల సంఖ్య?**

ఎ) 320 బి) 360 సి) 180 డి) 120

**17. రెండు రేఖాంశాల మధ్య దూరం ఎన్ని డిగ్రీలు?**

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

**18. ఒక డిగ్రీ రేఖాంశం తిరగడానికి భూమికి ఎంత సమయం పడుతుంది?**

ఎ) 24 ని॥లు బి) 16 ని॥లు సి) 4 ని॥లు డి) 2 ని॥లు

**19. 'మధ్యాహ్న రేఖ' అని ఏ రేఖను పిలుస్తారు ?**

ఎ) అక్షాంశం బి) రేఖాంశం సి) కర్కటరేఖ డి) మకరరేఖ

**20. గ్రీనిచ్ స్థానిక సమయంను ఏదేశం తన ప్రామాణిక సమయంగా నిర్ణయించుకుంది ?**

ఎ) అమెరికా బి) ఇంగ్లాండ్ సి) భారతదేశం డి) రష్యా

**21. గ్రీనిచ్ రేఖ లండన్ నగరంలోని ఏ నదితీరం నుండి వెళుతుంది ?**

ఎ) జాన్ నది బి) అమెజాన్ సి) థేమ్స్ డి) ఓల్గా

**22. ఏ రేఖాంశ స్థానిక సమయాన్ని భారత ప్రామాణిక సమయంగా గుర్తించారు?**

ఎ) 82 $^1/_2$° తూర్పు రేఖాంశం బి) 82 $^1/_2$° పశ్చిమ రేఖాంశం

సి) 84 $^{1}/_{2}$° తూర్పు రేఖాంశం డి) 84 $^{1}/_{2}$° పశ్చిమ రేఖాంశం

**23. భారత ప్రామాణిక సమయం గ్రీనిచ్ సమయానికి ఎంత ముందుంటుంది ?**

ఎ) 8 గంటలు బి) 4గం.30 ని॥లు సి) 5గం.30 ని॥లు డి) 6 గంటలు

**24. భూమి సూర్యుని చుట్టూ తిరగడం వల్ల ఏర్పడేవి ?**

ఎ) పగలు – రాత్రి బి) కాలాలు సి) ఋతువులు డి) బి మరియు సి

**25. పిగ్మీలు ఏ ప్రాంతంలో నివశిస్తారు ?**

ఎ) భూమధ్య రేఖ ప్రాంతం బి) ధృవ ప్రాంతం

సి) ఉష్ణమండల ఎడారులు డి) మధ్యధరా ప్రాంతం

**26. వెడల్పు ఆకులుగల చెట్లు ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉంటాయి ?**

ఎ) భూమధ్యరేఖా ప్రాంతం బి) మధ్యదరా ప్రాంతం

సి) ధృవప్రాంతం డి) గడ్డి భూముల ప్రాంతం

**27. ఉష్ణమండల గడ్డి భూములను ఏమని పిలుస్తారు ?**

ఎ) స్టెప్పీలు బి) వెల్డులు సి) సవానాలు డి) ప్రెయరీలు

**28. దక్షిణ అమెరికాలోని సమశీతోష్ణ మండలపు గడ్డి భూములను ఏమని పిలుస్తారు ?**

ఎ) స్టెప్పీలు బి) వెల్డులు సి) డౌనులు డి) పంపాలు

**29. ఎస్కిమోలు నివసించే ప్రాంతం ?**

ఎ) టండ్రా ప్రాంతం బి) ఉష్ణ మండల ఎడారుల ప్రాంతం

సి) భూమధ్య రేఖ ప్రాంతం డి) గడ్డి భూముల ప్రాంతం

**30. సూర్యుని చుట్టూ తిరిగే గోళాలను ఏమని పిలుస్తారు ?**

ఎ) గ్రహాలు బి) నక్షత్రాలు సి) ఉపగ్రహాలు డి) గ్రహ శకలాలు

**31. భూమికి అతి సమీపంగా ఉన్న నక్షత్రం ?**

ఎ) ప్రాక్సిమా సెంటారి బి) సూర్యుడు

సి) అల్ఫా సెంటారి డి) దేనెబ్

**32. సూర్యుని చుట్టూ తిరిగే గ్రహాల్లో, దూరంలో భూమి ఎన్నవది ?**

ఎ) 2 వది బి) 3 వది సి) 4 వది డి) 5 వది

**33. భూమిని రెండు అర్థభాగాలుగా విభజించే రేఖ ?**

ఎ) గ్రీనీచ్ రేఖ బి) మకర రేఖ సి) కర్కాటక రేఖ డి) భూమధ్య రేఖ

34. 23 $^{1}/_{2}$° దక్షిణ అక్షాంశాన్ని ఏమని పిలుస్తారు ?

ఎ) భూమధ్య రేఖ బి) గ్రీనీట్ రేఖ సి) మకర రేఖ డి) కర్కట రేఖ

**35. కింది వాటిలో ప్రధాన రేఖాంశం ?**

ఎ) 0° రేఖాంశం బి) 821/2° తూర్పు రేఖాంశం

సి) 180° పశ్చిమ రేఖాంశ　　　డి) 180° తూర్పు రేఖాంశం

36. మొత్తం రేఖాంశాల సంఖ్యలో అక్షాంశాల భాగం ?

ఎ) 1/3　　బి) 1/2　　సి) 3/4　　డి) 1/4

37. వేటి ఆధారంగా భూగోళాన్ని వివిధ శీతోష్ణస్థితి మండలాలుగా వర్గీకరించారు ?

ఎ) రేఖాంశాలు　　బి) అక్షాంశాలు

సి) భూ అక్ష్యం,కక్ష్య　　డి) గ్రీనీచ్ రేఖ, 0° రేఖాంశం

38. వేటిని కాల నిర్ణయ రేఖలు అంటారు ?

ఎ) కర్కట రేఖ,మకర రేఖ　　బి) 66 1/2° దక్షిణ,ఉత్తర అక్షాంశ రేఖలు

సి) రేఖాంశాలు　　డి) అక్షాంశాలు

39. భూ భ్రమణ వేగం (గం. కు) ?

ఎ) 1310 కీ, మీ　　బి) 1560 కి.మీ　　సి) 1610 కి.మీ　　డి) 1820 కి.మీ

40. భూకక్ష్య పొడవు ?

ఎ) 785 మి. కి.మి　　బి) 826 మి. కి.మి

సి) 914 మి.కి.మి　　డి) 965 మిలియన్ కి.మి

41. భూమి ఉపరితల సగటు ఉష్ణోగ్రత ?

ఎ) 13° సెల్సియస్　　బి) 16° సెల్సియస్　　సి) 18° సెల్సియస్　　డి) 22° సెల్సియస్

42. ఉష్ణోగ్రతకు అంతర్జాతీయ కొలమానం ?

ఎ) సెల్సియస్　　బి) సెంటిగ్రేడ్　　సి) ఫారన్ హీట్　　డి) కెల్విన్

43. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం నమోదైన ప్రాంతం ?

ఎ) రామగుండం　　బి) రామ్‌పూర్　　సి) జైసల్మేర్　　డి) నాగ్‌పూర్

44. ఈ కింది వాటిలో ఊహరేఖ ?

ఎ) మకర రేఖ　　బి) భూమధ్య రేఖ　　సి) గ్రీనీచ్ రేఖ　　డి) పైవన్నీ

45. అతిపొడవైన అక్షాంశం ?

ఎ) 90° అక్షాంశం　　బి) 66 1/2° దక్షిణ అక్షాంశం

సి) 66 1/2° ఉత్తర అక్షాంశం　　డి) భూమధ్య రేఖ

**జవాబులు**

1) ఎ 2) డి 3) బి 4) బి 5) డి 6) ఎ 7) బి 8) సి 9) డి 10) ఎ11) బి12) డి13) డి14) ఎ
15) డి16) బి17) ఎ18) సి19) బి20) బి21) సి22) ఎ23) సి24) డి25) ఎ26) బి27) సి28) డి
29) ఎ30) ఎ31) బి32) బి33) డి34) సి35) ఎ36) బి37) బి38) సి39) సి40) డి41) ఎ42) డి43) సి
44) డి45) డి

# 10. మనదేశం

1. ప్రపంచంలో అతిపెద్ద విస్తీర్ణం గల దేశాల్లో భారతదేశ స్థానం ?

   ఎ) 5వ    బి) 6వ    సి) 7వ    డి) 9వ

2. భారతదేశ భూవిస్తీర్ణం ?

   ఎ) 5.28 మిలియన్ చ.కి.మీ    బి) 3.28 మి.చ.కీ.మీ

   సి) 2.75 మి.చ.కీ.మీ    డి) 4.25 మి.చ.కీ.మీ

3. క్రింది వాటిలో భారతదేశం మధ్యగుండా వెళుతున్న రేఖ ?

   ఎ) భూమధ్య రేఖ    బి) మకర రేఖ    సి) కర్కాటక రేఖ    డి) గ్రీనిచ్ రేఖ

4. 2001 జనాభా లెక్కల ప్రకారం మన దేశ జనాభా ?

   ఎ) 102.7 కోట్లు    బి) 127.2కోట్లు    సి) 101.6 కోట్లు    డి) 116.3 కోట్లు

5. కాశ్మీర్ నుండి కన్యాకుమారికి మధ్యగల దూరం ?

   ఎ) 2933 కి.మీ    బి) 3214 కి.మీ    సి) 2914 కి.మీ    డి) 3233 కి.మీ

6. హిమాలయాలు ఎన్ని కి.మీ. పొడవున వ్యాపించి ఉన్నాయి ?

   ఎ) 2240    బి) 2340    సి) 2400    డి) 2540

7. ద్వీపకల్ప పీఠభూమి ఉత్తరభాగాన్ని ఎలా పిలుస్తారు ?

   ఎ) మాల్వా పీఠభూమి    బి) చోటానాగ్ పూర్ పీఠభూమి

   సి) దక్కన్ పీఠభూమి    డి) వింద్యా పీఠభూమి.

8. మాల్వా పీఠభూమి, దక్కన్ పీఠభూమిని వేరుచేస్తున్న నది ?

   ఎ) తపతి    బి) నర్మద    సి) లూనీ    డి) గోదావరి

9. తూర్పు కనుమలు, పశ్చిమ కనుమలు ఎక్కడ కలుస్తాయి ?

   ఎ) యాలకుల కొండల దగ్గర    బి) అన్నామలై కొండల వద్ద

   సి) నీలగిరి కొండల వద్ద    డి) నల్లమల కొండల దగ్గర

10. తూర్పు, పశ్చిమ తీర మైదానాలు ఎక్కడ కలుస్తాయి ?

    ఎ) రామేశ్వరం    బి) తిరువనంత పురం    సి) మాహి    డి) కన్యాకుమారి

11. మిక్కిలి సారవంతమైన నేలలు ?

    ఎ) ఒండ్రు మట్టి నేలలు    బి) ఎర్ర మట్టి నేలలు

    సి) నల్లరేగడి నేలలు    డి) పైవన్నీ

12. మెత్తని ఇనుప పదార్థం ఏ నేలల్లో ఎక్కువగా ఉంటుంది ?

    ఎ) ఇసుక నేలలు    బి) ఎర్ర మట్టి నేలలు    సి) నల్ల రేగడి నేలలు    డి) ఒండ్రు నేలలు

13. ఏ నేలల్లో పొటాష్, ఫాస్ఫారిక్ ఆమ్లములు ఎక్కువగా ఉంటాయి ?

ఎ) ఒండ్రు నేలలు బి) నల్ల రేగడి నేలలు సి) ఎర్ర నేలలు డి) ఇసుక నేలలు

14. దక్షిణ భారతదేశం ఏ శీతోష్ణస్థితి ప్రాంతంలో ఉంది ?

ఎ) సమశీతోష్ణ మండలం బి) ఉష్ణ మండలం

సి) ఆయన రేఖా మండలం డి) శీతల మండలం

15. అటవీ ప్రాంతం ఎక్కువగా ఉన్న రాష్ట్రం ?

ఎ) ఆంధ్ర ప్రదేశ్ బి) అరుణాచల్ ప్రదేశ్ సి) ఉత్తర ప్రదేశ్ డి) మధ్య ప్రదేశ్

16. బంగారు గనులకు ప్రసిద్ధి చెందని ప్రాంతం ?

ఎ) బెంగళూరు బి) కోయం బత్తూరు సి) కోజికోడు డి) సింగ్‌భమ్

17. భారతదేశం ఏ ఖనిజ ఉత్పత్తిలో ప్రపంచంలోనే ప్రథమస్థానంలో ఉంది ?

ఎ) బాక్సైట్ బి) జిప్సం సి) అభ్రకం డి) నేలబొగ్గు

18. రాజస్థాన్ లో అధికంగా లభించే ఖనిజం ?

ఎ) ఇనుము బి) జిప్సం సి) అభ్రకం డి) బాక్సైట్

19. మనరాష్ట్ర జంతువు ?

ఎ) పులి బి) ఆవు సి) కృష్ణజింక డి) సింహం

20. దిల్వారా జైన్ దేవాలయాలు ఎక్కడ ఉన్నాయి ? (టెట్ – జూలై 2011)

ఎ) హార్యానా బి) పంజాబ్ సి) తమిళనాడు డి) రాజస్థాన్

21. మన రాజ్యాంగం ఎన్ని భాషలను గుర్తించింది ?

ఎ) 22 బి) 24 సి) 18 డి) 20

22. 'మౌంట్ అబూ' ఏ పర్వతాల్లో ఉంది ?

ఎ) హిమాలయాలు బి) ఆరావళి సి) వింధ్యా డి) సాత్పురా

**జవాబులు**

1) సి 2) బి 3) సి 4) ఎ 5) బి 6) సి 7) ఎ 8) బి 9) సి 10) డి 11) ఎ 12) సి 13) ఎ 14) బి 15) డి 16) ఎ 17) సి 18) బి 19) సి 20) డి 21) ఎ 22) బి

# 11. మన రాష్ట్రం

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తీర్ణం?
   ఎ) 2.75 లక్షల చ.కి.మీ.  బి) 3.25 లక్షల చ.కి.మీ.
   సి) 2.58 లక్షల చ.కి.మీ.  డి) 3.10 లక్షల చ.కి.మీ.
2. గ్రామ సర్పంచ్‌ను ఎవరు ఎన్నుకుంటారు?
   ఎ) గ్రామ పంచాయితీ సభ్యులు  బి) గ్రామ ప్రజలు
   సి) గ్రామసభ  డి) వార్డ్ మెంబర్లు
3. కనిష్ట ఓటుహక్కు వయసు?
   ఎ) 25 సంవత్సరాలు  బి) 21 సంవత్సరాలు
   సి) 19 సంవత్సరాలు  డి) 18 సంవత్సరాలు
4. గ్రామ ఉప సర్పంచ్‌ను ఎవరు ఎన్నుకుంటారు?
   ఎ) గ్రామ సర్పంచ్  బి) గ్రామ పంచాయితీ సభ్యులు
   సి) గ్రామసభ  డి) గ్రామ ప్రజలు
5. గ్రామ సర్పంచ్ పదవీ కాలం?
   ఎ) 6 సంవత్సరాలు  బి) 5 సంవత్సరాలు
   సి) 4 సంవత్సరాలు  డి) 2 సంవత్సరాలు
6. గ్రామ పంచాయతీ విధి కానిది?
   ఎ) గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం  బి) జనన మరణాలను నమోదు చేయడం
   సి) కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం  డి) గ్రామంలో రోడ్లు వేయడం
7. గ్రామ పంచాయితీ కార్యకలాపాలను నిర్వహించేవాడు?
   ఎ) గ్రామ సర్పంచ్  బి) గ్రామ ఉపసర్పంచ్
   సి) గ్రామసభ అధ్యక్షుడు  డి) గ్రామ కార్యదర్శి
8. మండల పరిషత్ అధ్యక్షుడిని ఎవరు ఎన్నుకుంటారు?
   ఎ) ఎం.పి.టి.సి.లు  బి) గ్రామాల సర్పంచ్‌లు
   సి) మండలంలో ప్రజలు  డి) మండలంలోని వార్డ్ సభ్యులు
9. జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులను ఎవరు ఎన్నుకొంటారు?
   ఎ) ఆయా మండలాల ప్రజలు  బి) జిల్లాలోని సర్పంచ్‌లందరూ
   సి) ఎం.పి.టి.సి.లు  డి) ఎం.పి.పి.లు

10. జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్‌ను ఎలా ఎన్నికవుతాడు?

ఎ) జిల్లాలోని వయోజన ఓటర్లందరూ ఎన్నుకుంటారు

బి) జిల్లాలోని అన్ని మండలాల జడ్‌పీటీసీలు ఎన్నుకుంటారు

సి) అన్ని మండలాల జడ్‌పీటీసీలు తమలో ఒకరిని ఎన్నుకుంటారు

డి) అన్ని మండలాల ఎంపీపీలు తమలో ఒకరిని ఎన్నుకుంటారు

11. మున్సిపాలిటి చైర్మన్‌ను ఎన్నుకొనే వారిని ఏమంటారు?

ఎ) వార్డ్ సభ్యులు బి) కౌన్సిలర్లు

సి) కార్పొరేటర్లు డి) బూత్ కమిటీ సభ్యులు

12. మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాన్ని ఈ రకమైన విభాగాలుగా విభజించి ఎలక్షన్లు జరుపుతారు?

ఎ) వార్డ్ బి) భూత్ సి) కౌన్సిల్ డి) డివిజన్

13. మున్సిపల్ కార్పొరేషన్ ఉన్న పట్టణ ప్రథమ పౌరుడిని ఏమని పిలుస్తారు?

ఎ) చైర్మన్ బి) మేయర్ సి) కమిషనర్ డి) కార్పొరేటర్

14. స్వాతంత్ర్యానంతరం పంచాయితీ రాజ్య వ్యవస్థను సూచించిన కమిటీ? **(TET-జూలై, 2011)**

ఎ) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ బి) యశ్వంత్‌రాయ్ కమిటీ

సి) మాల్కమ్ ఆదిశేషయ్య కమిటీ డి) బన్సారీలాల్ జవహర్ కమిటీ

15. గవర్నర్‌ను ఎవరు నియమిస్తారు?

ఎ) ప్రధానమంత్రి బి) పార్లమెంట్

సి) రాష్ట్రపతి డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

16. రాష్ట్ర శాసనసభను రద్దు చేసే అధికారం గలవారు?

ఎ) ప్రధానమంత్రి బి) ముఖ్యమంత్రి సి) రాష్ట్రపతి డి) గవర్నర్

17. విధానసభ సమావేశాలకు అధ్యక్షత వహించేవారు?

ఎ) విధాన సభ స్పీకర్ బి) గవర్నర్

సి) ముఖ్యమంత్రి డి) విధాన పరిషత్ చైర్మన్

18. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం ఎవరి ఇష్టాఇష్టాల ప్రకారం జరుగుతుంది?

ఎ) గవర్నర్ బి) ముఖ్యమంత్రి

సి) అధికార పార్టీ అధ్యక్షుడు డి) విధానసభ సభ్యులు

19. రాష్ట్ర మంత్రిమండలి ఎవరికి బాధ్యత వహిస్తుంది?

ఎ) గవర్నర్‌కు బి) ముఖ్యమంత్రికి సి) శాసనసభకు డి) శాసనసభ స్పీకర్‌కు

20. ప్రపంచంలో రెండో అత్యంత వేగవంతమైన జంతువు? **(TET-జూలై, 2011)**

ఎ) కుందేలు బి) ఖడ్గమృగం సి) చిరుతపులి డి) కృష్ణజింక

21. **మన రాష్ట్ర చిహ్నం?**

ఎ) అశోక చక్రం బి) మూడు సింహాలు సి) పూర్ణకుంభం డి) అమరావతి స్థూపం

22. **మన రాష్ట్ర పక్షి?**

ఎ) నెమలి బి) పావురం సి) కోకిల డి) పాలపిట్ట

23. **''మా తెలుగుతల్లికి మల్లెపూదండ'' గేయ రచయిత?**

ఎ) శంకరంబాడి సుందరాచారి బి) దాశరథి

సి) డా.సి. నారాయణరెడ్డి డి) శ్రీశ్రీ

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) ఎ | 2) సి | 3) డి | 4) బి | 5) బి | 6) సి | 7) డి | 8) ఎ | 9) ఎ | 10) సి |
| 11) బి | 12) డి | 13) బి | 14) ఎ | 15) సి | 16) డి | 17) ఎ | 18) బి | 19) సి | 20) డి |
| 21) సి | 22) డి | 23) ఎ | | | | | | | |

# 12. భారతదేశ చరిత్ర, సంస్కృతి

1. చక్రం ఎప్పుడు కనుగొనబడింది? (టెట్-జూలై, 2011)
   ఎ) నవీన శిలాయుగం
   బి) మధ్య శిలాయుగం
   సి) లోహయుగం
   డి) పాతరాతి యుగం

2. 'బలి' దేని పేరు? (టెట్-జూలై, 2011)
   ఎ) ఒక తెగ ముఖ్య సైనికాధికారి
   బి) పూర్వ చారిత్రక యుగపు ఒక రకమైన నృత్యం
   సి) తొలివేదకాలపు పన్ను
   డి) వేదకాలంనాటి లిపి

3. జాతీయ చిహ్నంపై ఉన్న 'సత్యమేవ జయతే' ఏ లిపిలో రాశారు? (టెట్-జూలై, 2011)
   ఎ) ద్రావిడ
   బి) దేవనాగరి
   సి) సంస్కృత
   డి) ప్రాకృతిక

4. ఏకశిలా నిర్మాణానికి ఉదాహరణ? (టెట్-జూలై, 2011)
   ఎ) సాంచి స్థూపం
   బి) మహాబలిపురం దేవాలయాలు
   సి) ఆలయ్ దర్వాజ్
   డి) కుతుబ్ మినార్

5. 'త్రిరత్న' సిద్ధాంతాలు దేనికి చెందుతాయి? (టెట్-జూలై, 2011)
   ఎ) బౌద్ధమతం
   బి) జైనమతం
   సి) జుడాయిజం
   డి) ఆదర్శవాదం

6. 'గాథాసప్తశతి'ని రచించినవాడు?
   ఎ) హర్షుడు
   బి) శాతవాహనుడు
   సి) హాలుడు
   డి) నాగార్జునుడు

7. మచిలీపట్నాన్ని పూర్వం ఏమని పిలిచేవారు?
   ఎ) మోటుపల్లి
   బి) మొగల్రాజపురం
   సి) భరుకచ్ఛం
   డి) మైసోలియా

8. ఆది మానవుడు జంతువులను వేటాడడానికి వేటిని ఆయుధాలుగా వాడాడు?
   ఎ) కర్రలు
   బి) ఇనుముతో చేసిన ఈటెలు
   సి) రాళ్లు
   డి) రాగితో చేసిన పనిముట్లు

9. ఉత్తర భారతదేశంలో ప్రాచుర్యంలో ఉన్న సంగీతం?
   ఎ) హిందుస్తానీ
   బి) పంజాబీ
   సి) రాజస్తానీ
   డి) అస్సామీ

10. 'ట్రిప్లికేన్ మాస్క్' ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్ సి) తమిళనాడు డి) కర్ణాటక

11. అజంతా, ఎల్లోరా శిల్పకళ చూడాలంటే ఏ రాష్ట్రానికి వెళ్లాలి?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు సి) ఒడిషా డి) మహారాష్ట్ర

12. అశోకచక్రంలో ఎన్ని ఆకులు ఉంటాయి?

ఎ) 12 బి) 24 సి) 36 డి) 18

13. మన జాతీయ పతాకంలోని అశోకచక్రాన్ని ఏ స్థూపం నుంచి గ్రహించారు?

ఎ) అమరావతి స్థూపం బి) నాగార్జునకొండ

సి) సాంచీ స్థూపం డి) సారనాథ్ స్థూపం

14. భారత రాజ్యాంగ పరిషత్ ఏ రోజున జాతీయపతాకాన్ని ఆమోదించింది?

ఎ) డిసెంబర్ 9, 1946 బి) జూలై 22, 1947

సి) ఆగస్ట్ 15, 1947 డి) జనవరి 26, 1950

15. జాతీయ పతాకాన్ని రూపొందించినవారు?

ఎ) గురజాడ అప్పారావు బి) పింగళి సుబ్బారావు

సి) పింగళి వెంకయ్య డి) దర్శి చెంచయ్య

16. జాతీయ జెండాలోని రంగులు త్యాగానికి, పవిత్రతకు, సంపదకు సంకేతాలు అని అభిప్రాయపడిన మహనీయుడు?

ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) బి.ఆర్. అంబేద్కర్

సి) మహాత్మాగాంధీ డి) జవహర్‌లాల్ నెహ్రూ

17. భారత జాతీయ చిహ్నం?

ఎ) అశోక చక్రం బి) సారనాథ్ స్థూపం

సి) మూడు సింహాల గుర్తు డి) అశోకుని శిలా స్తంభం

18. మన జాతీయ చిహ్నంలో కనబడే జంతువులు?

ఎ) మూడు సింహాలు బి) సింహాలు, గుర్రం, ఎద్దు

సి) సింహాలు, నెమలి, గుర్రం డి) సింహాలు, ఎద్దు, పావురం

19. భారత జాతీయగీతాన్ని రాజ్యాంగపరిషత్ ఏ తేదీన ఆమోదించింది?

ఎ) జనవరి 24, 1950 బి) జనవరి 26, 1950

సి) నవంబర్ 24, 1949 డి) ఆగస్ట్ 26, 1947

20. భారత జాతీయగీతాన్ని మొదట ఏ నగరంలో ఆలపించారు?

ఎ) త్రిపుర బి) హరిపూర్ సి) ఢిల్లీ డి) కలకత్తా

21. భారత జాతీయగీతాన్ని ప్రథమంగా ఎప్పుడు ఆలపించారు?

ఎ) 1922 ఆగస్ట్, 15 బి) 1911 డిసెంబర్, 27

సి) 1934 నవంబర్, 27 డి) 1946 జనవరి, 27

22. భారత జాతీయగీతం పూర్తిగా ఆలపించడానికి ఎంత సమయం పడుతుంది?

ఎ) 56 సెకన్లు బి) 20 సెకన్లు సి) 52 సెకన్లు డి) 38 సెకన్లు

23. 'వందేమాతర' గీతం ఏ బెంగాలీ నవలలోనిది?

ఎ) మదర్ ఇండియాలో బి) ఆనంద్‌మఠ్

సి) బెంగాలీ ధర్పణ్ డి) అవేక్ ఇండియా

24. వందేమాతర గీత రచయిత?

ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) పింగళి వెంకయ్య

సి) బంకించంద్ర ఛటర్జీ డి) అరవింద్ ఘోష్

25. తెల్లని వెన్నెలతో, విరబూసిన చెట్లతో, స్వచ్ఛమైన నవ్వులతో, మధురమైన మాటలతో మాకు సుఖాలు కలిగించాలని వేడుకుంటున్నాం అనే భావం ఏగీతంలో ఉంది?

ఎ) జనగణమణ గేయం బి) వందేమాతర గీతం

సి) సారేజహసే అచ్ఛా గీతం డి) భారతదేశ ప్రతిజ్ఞ

26. మన జాతీయ జంతువుగా పులిని ఏ సంవత్సరంలో గుర్తించారు?

ఎ) 1956 బి) 1964 సి) 1972 డి) 1974

27. భారత ప్రభుత్వం 'టైగర్ ప్రాజెక్ట్' అనే పులుల సంరక్షణ పథకాన్ని ఏ సంవత్సరంలో చేపట్టింది?

ఎ) 1972 బి) 1973 సి) 1994 డి) 1975

28. నెమలిని జాతీయ పక్షిగా భారత ప్రభుత్వం ఏ సంవత్సరంలో గుర్తించింది?

ఎ) 1964 బి) 1956 సి) 1959 డి) 1967

29. పూర్వ చారిత్రక యుగం గురించి తెలుసుకోవడానికి ఆధారాలు?

ఎ) లిఖిత ఆధారాలు బి) తాళపత్ర గ్రంథాలు

సి) శిలాశాసనాలు డి) పురావస్తు శాస్త్రం

30. భారతదేశంలో చారిత్రక యుగం ఎవరి రాకతో ప్రారంభమైంది?

ఎ) ద్రావిడులు బి) ఆర్యులు సి) గ్రీకులు డి) అరబ్బులు

31. ఆర్యుల చరిత్రకు ఆధారం?

ఎ) పురావస్తు శాస్త్రం బి) తవ్వకాల్లో లభించిన వస్తువులు

సి) ప్రాచీన సాహిత్యం డి) వేద సాహిత్యం

32. వేదాల్లో మొదటిది?

ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం సి) ఆధర్వణ వేదం డి) సామవేదం

33. భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన మొదటి మహిళ?

ఎ) అనిబిసెంట్ బి) దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

సి) సరోజినినాయుడు డి) విజయలక్ష్మి పండిట్

34. రుగ్వేదంను ఏ లిపిలో రాశారు?

ఎ) బ్రహ్మిలిపి బి) ప్రాకృత లిపి సి) దేవనాగరి లిపి డి) సంస్కృత లిపి

35. ఆర్యుల ప్రధాన వృత్తి?

ఎ) పశువుల పెంపకం బి) వ్యవసాయం సి) పౌరోహిత్యం డి) వేటాడటం

36. ఆర్యులు సప్తసింధు ప్రాంతం నుంచి వచ్చి ఏ నదీ తీర ప్రాంతంలో స్థిరపడి నివసించేవారు?

ఎ) గంగా బి) యమున సి) సరస్వతి డి) సట్లేజ్

37. ఆర్యులు వేటిని ప్రధాన సంపదగా భావించి పూజించేవారు?

ఎ) గుర్రాలు

బి) ఇనుప పనిముట్లు

సి) యజ్ఞయాగాలకు ఉపయోగించే వస్తువులు

డి) పశువులు

38. దశరాజ్ఞ యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది?

ఎ) ఆర్య తెగల మధ్య బి) ఆర్యులకు, ద్రావిడులకు

సి) ఆర్యులకు, ధాస్సులకు డి) స్థానికులకు, ఆర్యులకు

39. దశరాజ్ఞ యుద్ధం ఏ నది ఒడ్డున జరిగింది?

ఎ) సింధు బి) యమునా సి) చినాబ్ డి) రావి

40. తొలివేద కాలంలో తెగ నాయకుడిని ఏమని పిలిచేవారు?

ఎ) రత్నిన్ బి) రాజన్ సి) ఆర్యన్ డి) నాయకన్

41. ఆర్యుల ప్రధాన దైవం?

ఎ) వరణుడు బి) పశుపతి సి) ఇంద్రుడు డి) అగ్ని

42. హరప్పా నాగరికత ఏ కాలంలో ఆవిర్భవించింది?

ఎ) క్రీ.పూ. 2500 బి) క్రీ.పూ. 1500 సి) క్రీ.పూ. 3000 డి) క్రీ.పూ. 2000

43. కింది వాటిలో పట్టణ నాగరికత?

ఎ) ఆర్య నాగరికత బి) హరప్పా నాగరికత

సి) మెసపటోమియా నాగరికత డి) సుమేరియా నాగరికత

44. హరప్పా నాగరికత కాలంలో విలసిల్లిన నగరాలు చాలా వరకు ఏ రాష్ట్రాల్లో ఉన్నాయి?

ఎ) మహారాష్ట్ర, గుజరాత్ బి) మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్

సి) రాజస్థాన్, పంజాబ్ డి) పైవన్నీ

45. ప్రణాళికాబద్ధమైన నాగరికత?

ఎ) హరప్పా నాగరికత బి) ఆర్య నాగరికత సి) ఈజిప్టు నాగరికత డి) గ్రీకు నాగరికత

46. హరప్పా ప్రజల ముఖ్య వృత్తి?

ఎ) గోవుల పెంపకం బి) జంతువులను వేటాడటం

సి) వ్యవసాయం డి) మత్స్య పెంపకం

47. హరప్పా వాసులకు తెలియని లోహం?

ఎ) రాగి బి) కాంస్యం సి) సీసం డి) ఇనుము

48. హరప్పా వ్యాపారులు ఏ దేశంతో వ్యాపారం చేసేవారు?

ఎ) ఇటలీ బి) అరేబియా సి) ఈజిప్టు డి) చైనా

49. హరప్పా నాగరికత కాలం నాటి ప్రధాన రేవు పట్టణం?

ఎ) మొహంజోదారో బి) చన్హుదారో సి) మోటుపల్లి డి) లోథాల్

50. హరప్పా ప్రజలు వేటితో చేసిన దుస్తులు ధరించేవారు?

ఎ) జనపనార బి) జంతువుల చర్మాలు, ఆకులు

సి) సిల్క్, నైలాన్ డి) ఉన్ని, పత్తి

51. సింధు నాగరికత ప్రజల ప్రధాన దైవం?

ఎ) అమ్మతల్లి బి) పశుపతి సి) అగ్ని డి) వరణుడు

52. హరప్పా నాగరికత కాలంలో ఏ లిపిని వాడేవారు?

ఎ) బ్రహ్మి లిపి బి) బొమ్మల లిపి సి) సరళరేఖా లిపి డి) ప్రాకృతిక లిపి

53. ఏ కాలంలో 'వర్ణ వ్యవస్థ' ఆవిర్భవించింది?

ఎ) హరప్పా నాగరికత చివరి కాలంలో బి) తొలివేద కాలంలో

సి) మలివేద కాలంలో డి) జైన, బౌద్ధ మతాలు ఆవిర్భవించిన కాలంలో

54. ఆర్యులు పూజించిన త్రిమూర్తులు?

ఎ) బ్రహ్మ, విష్ణువు, శివుడు బి) ఇంద్రుడు, వరణుడు, శివుడు

సి) పశుపతి, రుద్ర, బ్రహ్మ డి) ప్రజాపతి, రుద్ర, విష్ణువు

55. ఆర్యులకు సంబంధించి కింది వాటిలో సరైనది?

ఎ) వీరు యజ్ఞయాగాది క్రతువులకు ప్రాధాన్యతనిచ్చేవారు

బి) వీరు జంతువులను చంపి వాటిని భగవంతునికి నైవేద్యంగా పెట్టి ఆరగించేవారు

సి) వీరు వ్యవసాయంలో ప్రగతి సాధించారు

డి) పైవన్నీ

56. ఇస్లాం మత సన్యాసులను ఏమని పిలుస్తారు?

ఎ) సున్నీలు బి) సూఫీలు సి) షియాలు డి) మౌల్వీలు

57. **మధ్యయుగంలో వచ్చిన మత సంస్కరణలను ఏ విధంగా పిలుస్తారు?**

ఎ) మతవాద ఉద్యమాలు బి) శుద్ధి ఉద్యమం

సి) భక్తి ఉద్యమం డి) వహాబీ ఉద్యమం

58. **భక్తి ఉద్యమ తొలి ప్రబోధకుడు?**

ఎ) రామానుజాచార్యుడు బి) రామానందుడు

సి) శంకరాచార్యుడు డి) మధ్వాచార్యుడు

59. **'రామ్, రహీమ్ ఒక్కరే' అని బోధించిన భక్తి ఉద్యమకారుడు?**

ఎ) గురునానక్ బి) కబీర్ సి) చైతన్యుడు డి) మీరాబాయి

60. **కింది వాటిలో సరైనది?**

ఎ) అద్వైతం–శంకరాచార్యుడు బి) ద్వైతం–మధ్వాచార్యుడు

సి) విశిష్ట అద్వైతం–రామానుజాచార్యులు డి) పైవన్నీ

61. **భగవంతుని దృష్టిలో అన్ని మతాల, కులాల ప్రజలు సమానమని ప్రబోధించినవారు?**

ఎ) గురునానక్ బి) నామ్‌దేవ్ సి) తుకారాం డి) కబీర్

62. **'ఆత్మకు, పరమాత్మకు తేడా లేదు' అని బోధించిన తత్వం?**

ఎ) ద్వైతం బి) అద్వైతం సి) విశిష్టద్వైతం డి) ద్వైతాద్వైతం

63. **'రామచరితమానస్' గ్రంథాన్ని హిందీలోకి అనువదించినవాడు?**

ఎ) రామానందుడు బి) చైతన్యుడు సి) తులసీదాస్ డి) కబీర్‌దాస్

64. **భక్తి ఉద్యమం మధ్యయుగ సమాజంలోని ప్రజలను బాగా ప్రభావితం చేయడానికి ప్రధాన కారణం?**

ఎ) భక్తి ఉద్యమకారుల ప్రవచనాలు పాటల రూపంలో ఉండటం వల్ల

బి) భక్తి ఉద్యమకారుల వేషధారణ ప్రజలను ఆకర్షించడం వల్ల

సి) భక్తి యోగులు వారి ప్రవచనాలను ప్రాంతీయ భాషల్లో బోధించడం వల్ల

డి) ప్రజలు అప్పటి సమాజంలోని ఆచార సంప్రదాయాలతో విసిగిపోవడం వల్ల

65. **'బసవపురాణం'ను కన్నడంలో రచించినవారు?**

ఎ) కంబన్ బి) బసవేశ్వరుడు సి) వల్లభాచార్యుడు డి) పంప

66. **'సాంచి స్థూపం' ఏ నగరానికి సమీపంలో ఉంటుంది?**

ఎ) భోపాల్ బి) పాట్నా సి) లక్నో డి) ఉజ్జయిని

67. **అజంతా గుహలు ఏ రాజు కాలం నాటివి?**

ఎ) రాజపుత్రులు బి) పల్లవులు సి) గుప్తులు డి) రాష్ట్రకూటులు

68. **మహాబలిపురంలోని ఆలయాలను నిర్మించినవారు?**

ఎ) నరసింహవర్మ బి) మహేంద్రవర్మ సి) మొదటి కృష్ణుడు డి) రాజరాజు

**69. కుతుబ్‌మినార్ నిర్మాణాన్ని పూర్తి చేసినవాడు?**

ఎ) అల్లావుద్దీన్ ఖిల్జీ బి) కుతుబ్‌ద్దీన్ ఐబక్ సి) బాల్బన్ డి) ఇల్‌టుట్‌మిష్

**70. 'ఆలమ్‌దర్వాజా'ను నిర్మించినవారు?**

ఎ) అక్బర్ బి) అల్లావుద్దీన్ ఖిల్జీ సి) ఫిరోజ్ షా తుగ్లక్ డి) షాజహాన్

**71. ఢిల్లీలో ఎర్రకోటను నిర్మించినవారు?**

ఎ) రాజా జైసింగ్ బి) అక్బర్ సి) పృథ్వీరాజ్ చౌహన్ డి) షాజహాన్

**72. హైదరాబాద్ నగరాన్ని నిర్మించినవారు?**

ఎ) ఇబ్రహిం కులీకుతుబ్ షాహి బి) అబ్దుల్లా కులీ కుతుబ్ షా

సి) మహ్మద్ కులీకుతుబ్ షా డి) కులీ కుతుబ్ హైదర్ షా

**73. గౌతమబుద్ధుని అసలు పేరు?**

ఎ) మహేంద్రుడు బి) రాహులుడు సి) శుద్ధోధనుడు డి) సిద్ధార్థుడు

**74. గౌతమబుద్ధుని బోధనలను ఏమని పిలుస్తారు?**

ఎ) ఆర్య సూత్రాలు బి) పంచవత్రాలు సి) త్రిపీటకాలు డి) త్రిరత్నాలు

**75. ప్రజలు దుఃఖ నివారణ పొందాలంటే వేటిని ఆచరించాలని గౌతమబుద్ధుడు ప్రబోధించాడు?**

ఎ) పంచవ్రతాలు బి) అష్టాంగమార్గాలు సి) త్రిరత్నాలు డి) సప్తసూత్రాలు

**76. జైనమతాచార్యులను ఏమని పిలుస్తారు?**

ఎ) తీర్థంకరులు బి) జీనులు సి) జ్ఞాత్రికులు డి) శ్రవణులు

**77. మొట్టమొదటి జైన తీర్థంకరుడు?**

ఎ) వర్ధమాన మహావీరుడు బి) పార్శ్వనాథుడు

సి) రుషభనాధుడు డి) జైనుడు

**78. వర్ధమాన మహావీరుడు జైనమతానికి ఎన్నో తీర్థంకరుడు?**

ఎ) 1వ బి) 100వ సి) 23వ డి) 24వ

**79. జైనమత సిద్ధాంతాలను ఏమని పిలుస్తారు?**

ఎ) త్రిపీటకాలు బి) త్రిరత్నాలు సి) పంచవ్రతాలు డి) షడ్దర్శనాలు

**80. మౌర్య రాజైన అశోకుడు కళింగ యుద్ధం తర్వాత శాంతి స్థాపనకు బౌద్ధమతాన్ని స్వీకరించాడు. కారణం?**

ఎ) లక్షలాదిమంది సైనికులు ప్రాణాలు పోగొట్టుకున్నా కూడ యుద్ధంలో విజయం లభించనందుకు

బి) యుద్ధంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయి, క్షతగాత్రులు అవడం వల్ల మనసు కలత చెందినందుకు

సి) చక్రవర్తి సింహాసనం భారంగా భావించి, మత బోధనలపై ఆసక్తి ఉండటం వల్ల

డి) పైవన్నీ

81. **శాతవాహన వంశ స్థాపకుడు?**

ఎ) గౌతమీపుత్ర శాతకర్ణి　　బి) గౌతములు

సి) శ్రీముఖుడు　　డి) యజ్ఞశ్రీ శాతకర్ణి

82. **శాతవాహనుల తొలి రాజధాని?**

ఎ) ప్రతిష్టానపురం　　బి) ధాన్యకటకం

సి) ధరణికోట　　డి) పాటలీపుత్ర

83. **శాతవాహన రాజుల్లో గొప్పవాడు?**

ఎ) శ్రీముఖుడు　　బి) హాలుడు

సి) యజ్ఞశ్రీ శాతకర్ణి　　డి) గౌతమీపుత్ర శాతకర్ణి

84. **ఆచార్య నాగార్జునుడు ఏ శాతవాహన రాజు ఆస్థానంలో ఉండేవాడు?**

ఎ) హాలుడు　　బి) రెండో పులోమావి

సి) యజ్ఞశ్రీ శాతకర్ణి　　డి) గౌతమీపుత్ర శాతకర్ణి

85. **'ఇండియన్ నెపోలియన్' అనే బిరుదు గల గుప్తరాజు?**

ఎ) శ్రీ గుప్తుడు　　బి) మొదటి చంద్రగుప్తుడు

సి) సముద్రగుప్తుడు　　డి) రెండో చంద్రగుప్తుడు

86. **గుప్త వంశంలో సుప్రసిద్ధుడు?**

ఎ) రెండో చంద్రగుప్తుడు　　బి) మొదటి చంద్రగుప్తుడు

సి) సముద్ర గుప్తుడు　　డి) స్కంద గుప్తుడు

87. **కింది వాటిలో సరైనది?**

ఎ) ఇండియన్ షేక్స్పియర్–కాళీదాసు　　బి) ఇండియన్ నెపోలియన్–సముద్రగుప్తుడు

సి) ఇండియన్ సీజర్–కనిష్కుడు　　డి) పైవన్నీ

88. **ఏ నాటకాన్ని కాళిదాసు రచించలేదు?**

ఎ) మాళవికాగ్నిమిత్రం　　బి) రఘువంశం

సి) విక్రమోర్వశీయం　　డి) శృంగార నైషధం

89. **'బృహత్సంహిత' అనే గ్రంథాన్ని రచించినవాడు?**

ఎ) నాగార్జునుడు　　బి) వరాహమిహిరుడు

సి) ఆర్యభట్ట　　డి) హాలుడు

90. **చాళుక్య రాజుల్లో గొప్పవాడు?**

ఎ) కుబ్జ విష్ణువర్ధనుడు　　బి) గుణగ విజయాధిత్యుడు

సి) రాజరాజ నరేంద్రుడు　　డి) జయసింహ వల్లభుడు

**91.  కింది వాటిలో తప్పుగా జతపర్చబడినది.**

ఎ) అశ్వఘోషుడు–బుద్ధచరితం          బి) ఆర్యభట్ట–సూర్యసిద్ధాంతం

సి) శ్రీకృష్ణదేవరాయలు–శృంగారనైషధం   డి) కాళిదాసు–మేఘసందేశం

**92.  రాజరాజనరేంద్రుని ఆస్థానంలోని పండితుడు?**

ఎ) శ్రీనాథుడు   బి) నన్నయ   సి) తిక్కన   డి) అల్లసాని పెద్దన

**93.  శ్రీకృష్ణదేవరాయలు ఏ వంశానికి చెందినవాడు?**

ఎ) సాళువ   బి) తుళువ   సి) సంగమ   డి) అరవీటి

**94.  శ్రీకృష్ణదేవరాయలు ఏ విదేశీ వర్తకులతో స్నేహ సంబంధాలు కొనసాగించాడు?**

ఎ) పోర్చుగీసు   బి) బ్రిటిష్   సి) అరబ్బులు   డి) గ్రీకులు

**95.  'ఆముక్తమాల్యద' అనే గ్రంథాన్ని రచించినవాడు?**

ఎ) హర్షుడు   బి) హాలుడు   సి) శ్రీకృష్ణదేవరాయలు   డి) రాజరాజనరేంద్రుడు

**96.  మధ్యయుగ భారతదేశంలో రైత్వారీ పద్ధతిని ప్రవేశపెట్టినవాడు?**

ఎ) అక్బర్   బి) షేర్షా

సి) అల్లావుద్దీన్ ఖిల్జీ   డి) మహ్మద్ బిన్ తుగ్లక్

**97.  అక్బర్ 'దిన్–ఇ–ఇల్లాహి' అనే నూతన మతాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టాడు?**

ఎ) క్రీ.శ. 1582   బి) క్రీ.శ. 1579   సి) క్రీ.శ. 1574   డి) క్రీ.శ. 1584

**98.  చౌత్, సర్దేశముఖి అనే పన్నులను వసూలు చేసిన రాజు?**

ఎ) అక్బర్   బి) షేర్షా

సి) శ్రీకృష్ణదేవరాయలు   డి) శివాజీ

**99.  కింది వాటిలో సరైనది?**

ఎ) నవరత్నాలు–చంద్రగుప్త విక్రమాదిత్యుడు

బి) అష్టదిగ్గజములు–శ్రీకృష్ణదేవరాయలు

సి) అష్టప్రధానులు–శివాజీ

డి) పైవన్నీ

**100. రెండో చంద్రగుప్తుడి  బిరుదు?**

ఎ) ఇండియన్ అలెగ్జాండర్   బి) దక్షిణ పథాపతి

సి) విక్రమాదిత్యుడు   డి) పైవన్నీ

**101. భారతదేశానికి వచ్చిన యూరోపియన్లలో మొదటివారు?**

ఎ) బ్రిటిష్‌వారు   బి) పోర్చుగీసువారు

సి) డచ్‌వారు   డి) ఫ్రెంచివారు

102. భారతదేశానికి వాస్కోడిగామా ఏ సంవత్సరంలో సముద్రమార్గాన్ని కనిపెట్టాడు?

ఎ) 1493 బి) 1498 సి) 1478 డి) 1473

103. భారతదేశానికి వచ్చిన యూరోపియన్ల మధ్య యుద్ధాలు జరగడానికి ప్రధాన కారణం?

ఎ) సామ్రాజ్యవాద కాంక్ష బి) యుద్ధ నైపుణ్య ప్రదర్శన

సి) వ్యాపార అభివృద్ధి డి) స్వదేశీ రాజుల మధ్య అనైక్యత

104. భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం ఏ సంవత్సరంలో జరిగింది?

ఎ) 1847 బి) 1857 సి) 1947 డి) 1942

105. కింది వారిలో భారత పునరుజ్జీవన పిత?

ఎ) కందుకూరి వీరేశలింగం బి) మహాత్మాగాంధీ

సి) సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ డి) రాజా రామ్ మోహన్ రాయ్

106. తెలుగు వాడుక భాష అభివృద్ధికి కృషి చేసినవారు?

ఎ) కందుకూరి వీరేశలింగం బి) రఘుపతి వెంకటరత్నంనాయుడు

సి) గిడుగు రామమూర్తి డి) గురజాడ అప్పారావు

107. బెంగాల్‌ను రెండుగా విభజించిన బ్రిటిష్ గవర్నర్ జనరల్?

ఎ) లార్డ్ కర్జన్ బి) లార్డ్ రిప్పన్ సి) లిట్టన్ డి) డల్హౌసీ

108. వందేమాతర ఉద్యమం ప్రారంభమవడానికి ప్రధాన కారణం?

ఎ) విదేశీ వస్తువులు విపరీతంగా దిగుమతి అవడం

బి) బెంగాల్ విభజన

సి) స్వదేశీ వస్తువులపై బ్రిటిష్ అధికారులు విపరీతంగా పన్నులు వేయడం

డి) బ్రిటిష్ వారి 'విభజించు, పాలించు' సిద్ధాంతం

109. హోంరూల్ ఉద్యమం ఏ సంవత్సరాల్లో జరిగింది?

ఎ) 1909-10 బి) 1912-13 సి) 1915-16 డి) 1919-20

110. మహాత్మాగాంధీ ఏ సంవత్సరంలో జన్మించారు?

ఎ) 1856 బి) 1859 సి) 1866 డి) 1869

111. కింది వాటిలో తప్పుగా జతపరిచినది?

ఎ) సహాయ నిరాకరణోద్యమం-1920

బి) శాసనోల్లంఘన ఉద్యమం-1930

సి) జలియన్ వాలాబాగ్ మారణకాండ-1919

డి) చంపారన్ సత్యాగ్రహం-1915

112. క్విట్ ఇండియా ఉద్యమం ఎప్పుడు జరిగింది?

ఎ) 1942 బి) 1944 సి) 1946 డి) 1947

113. భారత జాతీయ కాంగ్రెస్‌ను 1885లో ఎవరు స్థాపించారు?

ఎ) మహాత్మాగాంధీ
బి)ఏ.వో. హ్యూమ్
సి) నెహ్రూ
డి) సురేంద్రనాథ్ బెనర్జీ

114. 'గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని ఎవరిని పిలుస్తారు?

ఎ) మహాత్మాగాంధీ
బి) గోపాలకృష్ణ గోఖలే
సి) దాదాభాయ్ నౌరోజీ
డి) మోతిలాల్ నెహ్రూ

115. స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి?

ఎ) అబుల్ కలాం ఆజాద్
బి) బి.ఆర్. అంబేద్కర్
సి) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
డి) ఎస్.వి. పటేల్

116. 'మహారాష్ట్ర సోక్రటీస్'గా ప్రసిద్ధి చెందినవారు?

ఎ) గోపాలకృష్ణ గోఖలే
బి) సర్దార్ వల్లభాయ్ పటేల్
సి) తిలక్
డి) అంబేద్కర్

117. 'స్వాతంత్ర్యం-నాజన్మ హక్కు' అని నినదించినవాడు?

ఎ) గాంధీ
బి) భగత్‌సింగ్
సి) లాలాలజపతిరాయ్
డి) తిలక్

118. వల్లభాయ్ పటేల్‌ను 'సర్దార్' అని గౌరవంతో పిలిచినవాడు?

ఎ) నెహ్రూ
బి) గాంధీ
సి) రవీంద్రనాథ్ ఠాగూర్
డి) సుభాష్ చంద్రబోస్

119. ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందిన మొదటి స్వతంత్ర భారత ఉప ప్రధాని?

ఎ) నెహ్రూ
బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్
డి) జగ్జీవన్‌రామ్

120. ''సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ''ని స్థాపించినవారు?

ఎ) గోపాలకృష్ణ గోఖలే
బి) టాగూర్
సి) సుభాష్ చంద్రబోస్
డి) దాదాబాయ్ నౌరోజీ

121. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులు?

ఎ) బాబు రాజేంద్రప్రసాద్
బి) సచ్చిదానంద సిన్హా
సి) అంబేద్కర్
డి) నెహ్రూ

122. ప్రకాశంపంతులు ఏ ఉద్యమం సందర్భంగా పోలీస్ తుపాకులకు భయపడకుండా 'కాల్చండిరా కాల్చండి' అని గర్జించాడు.

ఎ) వందేమాతర ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం

సి) సైమన్ కమిషన్ బహిష్కరణ ఉద్యమం

డి) జలియన్ వాలాబాగ్ మారణకాండకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం

**123. తాను సంపాదించినదంతా స్వాతంత్ర్యోద్యమానికి విరాళం ఇచ్చిన మహావ్యక్తి?**

ఎ) ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు బి) నేతాజీ సుభాష్ చంద్రబోస్

సి) లోకమాన్య తిలక్ డి) పైవన్నీ

**124. మన దేశంలో మొదటి మహిళా గవర్నర్?**

ఎ) దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ బి) అరుణా అసఫ్ అలీ

సి) విజయలక్ష్మి పండిట్ డి) సరోజినీనాయుడు

**125. 'జాతీయ విద్యా దినోత్సవం'ను ఏ రోజున జరుపుకుంటాం?**

ఎ) సెప్టెంబర్, 5 బి) అక్టోబర్, 8 సి) నవంబర్, 12 డి) డిసెంబర్, 18

**126. ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించినవారు?**

ఎ) మౌలానా అబుల్ కలాం ఆజాద్ బి) సుభాష్ చంద్రబోస్

సి) భగత్‌సింగ్ డి) నెహ్రూ

**127. 'పంజాబ్ నవజవాన్ భారత సభ' అనే సంస్థను స్థాపించినవాడు?**

ఎ) భగత్‌సింగ్ బి) తిలక్

సి) లాలాలజపతిరాయ్ డి) లాలాహరదయాళ్

**128. 1946లో తాత్కాలిక భారత ప్రభుత్వానికి నాయకత్వం వహించినవాడు?**

ఎ) అంబేద్కర్ బి) గాంధీ సి) బాబు రాజేంద్రప్రసాద్

డి) నెహ్రూ

**129. ఎవరి పుట్టినరోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్, 12న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటాం?**

ఎ) అంబేద్కర్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్

సి) మౌలానా అబుల్ కలాం ఆజాద్ డి) సరోజినీ నాయుడు

## సమాధానాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) ఎ | 2) సి | 3) బి | 4) బి | 5) బి | 6) సి | 7) డి |
| 8) సి | 9) ఎ | 10) సి | 11) డి | 12) బి | 13) డి | 14)బి |
| 15) సి | 16) ఎ | 17) సి | 18) బి | 19) ఎ | 20) డి | 21) బి |
| 22) సి | 23) బి | 24) సి | 25) బి | 26) సి | 27) బి | 28) ఎ |
| 29) డి | 30) బి | 31) డి | 32) ఎ | 33) సి | 34) సి | 35) బి |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 36) బి | 37) డి | 38) ఎ | 39) డి | 40) బి | 41) సి | 42) ఎ |
| 43) బి | 44) సి | 45) ఎ | 46) సి | 47) డి | 48) సి | 49) డి |
| 50) డి | 51) ఎ | 52) బి | 53) సి | 54) డి | 55) డి | 56) బి |
| 57) సి | 58) ఎ | 59) బి | 60) డి | 61) ఎ | 62) బి | 63) సి |
| 64) సి | 65) బి | 66) ఎ | 67) సి | 68) ఎ | 69) డి | 70) బి |
| 71) డి | 72) సి | 73) డి | 74) ఎ | 75) బి | 76) ఎ | 77) సి |
| 78) డి | 79) బి | 80) బి | 81) సి | 82) ఎ | 83) డి | 84) డి |
| 85) సి | 86) ఎ | 87) డి | 88) డి | 89) బి | 90) సి | 91) సి |
| 92) బి | 93) బి | 94) ఎ | 95) సి | 96) బి | 97) ఎ | 98) డి |
| 99) డి | 100) సి | 101) బి | 102) బి | 103) సి | 104) బి | 105) డి |
| 106) సి | 107) ఎ | 108) బి | 109) సి | 110) డి | 111) డి | 112) ఎ |
| 113) బి | 114) సి | 115) బి | 116) ఎ | 117) డి | 118) బి | 119) సి |
| 120) ఎ | 121) సి | 122) సి | 123) ఎ | 124) డి | 125) సి | 126) బి |
| 127) ఎ | 128) డి | 129) సి | | | | |

# 13. భారత రాజ్యాంగం

1. భారత రాజ్యాంగ సభ అధ్యక్షుడు?

   ఎ) నెహ్రూ　　బి) బాబు రాజేంద్రప్రసాద్

   సి) రాధాకృష్ణన్　　డి) గాంధీ

2. రాజ్యాంగంలో నిర్దేశించిన ప్రాథమిక హక్కులెన్ని?

   ఎ) 6　　బి) 7　　సి) 8　　డి) 9

3. ప్రాథమిక హక్కుల్లో మొదటిది?

   ఎ) స్వాతంత్ర్యపు హక్కు　　బి) విద్యా, సాంస్కృతిక హక్కు

   సి) సమానత్వపు హక్కు　　డి) రాజ్యాంగ పరిహార హక్కు

4. సమాచార హక్కు చట్టం ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది?

   ఎ) అక్టోబర్ 2, 2005　　బి) అక్టోబర్ 12, 2005

   సి) సెప్టెంబర్ 5, 2005　　డి) సెప్టెంబర్ 12, 2005

5. సమాచార హక్కు చట్టం ప్రకారం వ్యక్తి ప్రాణానికి, స్వేచ్ఛకు సంబంధించిన సమస్య అయితే ఆ సమాచారాన్ని దరఖాస్తుదారుకు ఎంత కాలం లోపులో ఇవ్వాలి?

   ఎ) 24 గంటలు　　బి) 48 గంటలు　　సి) 72 గంటలు　　డి) 36 గంటలు

6. ఆదేశిక సూత్రాలను మన రాజ్యాంగంలో ఎన్నో భాగంలో పొందుపర్చారు?

   ఎ) 2వ　　బి) 3వ　　సి) 4వ　　డి) 5వ

7. గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయాలని మన రాజ్యాంగంలోని ఏ విభాగంలో నిర్దేశించారు?

   ఎ) ప్రవేశిక　　బి) ప్రాథమిక హక్కులు

   సి) ప్రాథమిక విధులు　　డి) ఆదేశికసూత్రాలు

8. మన రాజ్యాంగం ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది?

   ఎ) జనవరి 26, 1950　　బి) నవంబర్ 26, 1950

   సి) ఆగస్ట్ 15, 1947　　డి) ఆగస్ట్ 26, 1950

9. సమాచార హక్కు చట్టానికి సంబంధించి కేంద్ర సమాచార కమిషనర్‌ను నియమించేవారు? (టెట్-జూలై, 2011)

   ఎ) భారత ప్రధానమంత్రి　　బి) పార్లమెంట్ నందలి మెజార్టీ పార్టీ సభ్యులు

   సి) భారత రాష్ట్రపతి　　డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

10. 'సామ్యవాదం' లక్ష్యం?

   ఎ) పరిపాలనా విషయాల్లో ఏ మత ప్రమేయం లేకుండా చేయడం

బి) ఎన్నుకోబడే అధ్యక్షుడిచే పరిపాలనా నిర్వహించడం
సి) భిన్నత్వంలో ఏకత్వం నెలకొల్పడం
డి) దేశ ఆర్థిక వనరులను సమాజ ప్రయోజనాలకు వినియోగించడం

11. రాజ్యసభ అధ్యక్షుడు?
ఎ) రాష్ట్రపతి బి) ఉపరాష్ట్రపతి
సి) లోక్‌సభ స్పీకర్ డి) రాజ్యసభ డిప్యూటి చైర్మన్

12. 'శాసనాలు' ఎవరు చేస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) కేంద్ర మంత్రిమండలి
సి) పార్లమెంట్ డి) ప్రధానమంత్రి

13. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద, లౌకిక' అనే పదాలను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?
ఎ) 42వ బి) 44వ సి) 46వ డి) 48వ

14. మన రాజ్యాంగ సభ మొదటి సమావేశం ఏ రోజున జరిగింది?
ఎ) ఆగస్ట్ 14, 1947 బి) డిసెంబర్ 9, 1946
సి) జూన్ 10, 1946 డి) ఆగస్ట్, 16 1947

15. రాజ్యాంగం అమల్లోకి వచ్చినపుడు దానిలో ఎన్ని నిబంధనలు, అనుబంధాలు ఉన్నాయి?
ఎ) 385, 10 బి) 395, 10 సి) 385, 8 డి) 395, 8

16. భారత రాజ్యాంగ రచనకు ఎంత కాలం పట్టింది?
ఎ) 2 సంవత్సరాల 10 నెలల 8 రోజులు
బి) 2 సంవత్సరాల 11 నెలల 10 రోజులు
సి) 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు
డి) 2 సంవత్సరాల 10 నెలల 18 రోజులు

17. 42వ రాజ్యాంగ సవరణను ఏ సంవత్సరంలో చేశారు?
ఎ) 1972 బి) 1974 సి) 1976 డి) 1978

18. భారత రాజ్యాంగ అధిపతి?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) పార్లమెంట్ డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

19. సమాచారహక్కు చట్టం-2005 ఏ రాష్ట్రానికి వర్తించదు?
ఎ) సిక్కిం బి) ఢిల్లీ సి) జమ్మూకాశ్మీర్ డి) మణిపూర్

20. కోరిన సమాచారాన్ని పొందడానికి దరఖాస్తు అందిన తేదీ నుంచి గడువు?
ఎ) 25 రోజులు బి) 30 రోజులు సి) 40 రోజులు డి) 45 రోజులు

21. సమాచారహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తే ప్రజా సమాచార అధికారికి ఎలాంటి శిక్ష వేస్తారు?

ఎ) రోజుకి ₹250ల చొప్పున 25000 వరకు

బి) నెలకు 25 వేలు

సి) రోజుకి ₹100ల చొప్పున గరిష్టంగా 50 వేల వరకు

డి) గరిష్టంగా 50 వేలు

**22. రాష్ట్ర సమాచార కమిషనర్‌ను నియమించేవారు?**

ఎ) గవర్నర్ బి) రాష్ట్రపతి సి) ముఖ్యమంత్రి డి) ప్రధానమంత్రి

**23. కేంద్ర సమాచార కమిషనర్ పదవీ కాలం?**

ఎ) 2 సంవత్సరాలు బి) 3 సంవత్సరాలు

సి) 4 సంవత్సరాలు డి) 5 సంవత్సరాలు

**24. సమాచారచట్టం అమలు తీరుపై కేంద్ర సమాచార కమిషన్ ఎవరికి తన వార్షిక నివేదికను సమర్పిస్తుంది?**

ఎ) సుప్రీంకోర్టుకు బి) కేంద్ర ప్రభుత్వానికి

సి) పార్లమెంట్‌కు డి) కేంద్ర కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్‌కు

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) బి | 2) ఎ | 3) సి | 4) బి | 5) బి | 6) సి | 7) డి | 8) ఎ | 9) సి | 10) డి |
| 11) బి | 12) సి | 13) ఎ | 14) బి | 15) డి | 16) సి | 17) సి | 18) ఎ | 19) సి | 20) బి |
| 21) ఎ | 22) ఎ | 23) డి | 24) బి | | | | | | |

# 14. ఐక్యరాజ్యసమితి

1. యు.ఎన్.ఒ.చే మానవహక్కుల ప్రకటన ఆమోదించిన తేదీ? (టెట్–జూలై, 2011)
   ఎ) 10 డిసెంబర్, 1946 బి) 10 డిసెంబర్, 1948
   సి) 12 అక్టోబర్, 1949 డి) 26 జనవరి, 1950
2. యు.ఎన్.ఒ. మానవహక్కుల కమిషన్‌ను ఏ సంవత్సరంలో స్థాపించింది?
   ఎ) 1946 బి) 1948 సి) 1950 డి) 1952
3. మానవ వికాసానికి ప్రాథమికమైన మానవ హక్కు?
   ఎ) జీవించే హక్కు బి) విద్యాహక్కు
   సి) ఆస్తిహక్కు డి) మతస్వాతంత్ర్యపు హక్కు
4. 'ఐక్యరాజ్యసమితి భవనం' ఏ నగరంలో ఉంది?
   ఎ) వాషింగ్టన్ బి) పారిస్ సి) న్యూయార్క్ డి) జెనివా
5. ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకుంటాం?
   ఎ) అక్టోబర్, 12 బి) అక్టోబర్, 1 సి) అక్టోబర్, 17 డి) అక్టోబర్, 24
6. యు.ఎన్.ఒ. ఏ రోజున ఏర్పడింది?
   ఎ) జనవరి 16, 1944 బి) జనవరి 24, 1945
   సి) అక్టోబర్ 24, 1945 డి) అక్టోబర్ 16, 1945
7. ప్రస్తుత యు.ఎన్.ఒ. సెక్రటరీ జనరల్ ?
   ఎ) బాన్ కీ మూన్ బి) బౌత్రోస్ ఘలీ సి) నెల్సన్ మండెలా డి) బరాక్ ఒబామా
8. నానాజాతిసమితిని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   ఎ) 1909 బి) 1919 సి) 1911 డి) 1921
9. యు.ఎన్.ఒ. భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాల సంఖ్య?
   ఎ) 15 బి) 10 సి) 8 డి) 5
10. ఏ దేశానికి యు.ఎన్.ఒ. భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లేదు?
    ఎ) జర్మనీ బి) ఫ్రాన్స్ సి) రష్యా డి) చైనా
11. అంతర్జాతీయ న్యాయస్థానం ఏ నగరంలో ఉంది?
    ఎ) వాషింగ్టన్ బి) వియన్నా సి) పారిస్ డి) ది హేగ్
12. దేన్ని 'ప్రపంచ బ్యాంక్' అని పిలుస్తారు?
    ఎ) డబ్ల్యు.టి.ఒ. బి) ఐ.ఎం.ఎఫ్. సి) ఐ.బి.ఆర్.డి డి) ఎఫ్.ఎ.ఒ.
13. యు.ఎన్.ఒ. భద్రతా మండలిలో మొత్తం సభ్య దేశాల సంఖ్య?

ఎ) 15　　బి) 150　　సి) 197　　డి) 202

**14. కింది వాటిలో సరైనది?**

ఎ) UNESCO-పారిస్　　బి) WHO-జెనీవా

సి) UNICEF-న్యూయార్క్　　డి) పైవన్నీ

**15. ఏది యు.ఎన్.ఒ. ప్రధాన లక్ష్యం కాదు?**

ఎ) ప్రపంచ శాంతి భద్రతలను కాపాడటానికి కృషి చేయడం

బి) ప్రపంచ దేశాల్లో అంతర్గత ప్రజాస్వామ్యం ఉండేటట్లుగా ప్రయత్నించడం

సి) ప్రపంచ దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంచడానికి చర్యలు తీసుకోవడం

డి) ప్రపంచ ప్రజలందరి మానవహక్కుల్ని పరిరక్షించేందుకు తోడ్పడటం

## సమాధానాలు

1) బి　2) ఎ　3) బి　4) సి　5) డి　6) సి　7) ఎ　8) బి　9) డి　10) ఎ

11) డి　12) సి　13) ఎ　14) డి　15) బి